

సీపీఎస్ సాధనా సంకల్ప రథయాత్ర విజయవంతం చేయండి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ఉద్యోగులకు శాపంగా మారిన కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి సిపిఎస్ సాధించాలని సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు సన్నాతన బాలస్వామి అన్నారు. శుక్రవారం కలెక్టర్ ఆఫీసులో వివిధ శాఖల ఉద్యోగులతో కలిసి సాధన సంకల్ప రథయాత్ర పోస్టరును ఏవో శంకర్ తో ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి బైక్ ర్యాలీ తర్వాత క్లాక్ టవర్ నిర్వహించి అక్కడ సర్కిల్లో మానవహారం నిర్వహిస్తామని తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయులు అందరూ భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థిత ప్రజ్ఞ ముఖ్య అతిథిగా విచ్చేసి సిపిఎస్ ఉద్యోగులకు సంబంధించి నష్టాలను వివరిస్తారని అన్నారు. ఈ జిల్లా కోశాధికారి రాఘవేంద్ర, జిల్లా నాయకులు కర్నయ్య, గోవర్ధనా చారి, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
శనివారం 29 జూలై 2023
1

హన్వాడగా ఎస్సై సాయిబాబా

నవతెలంగాణ - హన్వాడ

సైబర్ నేరస్తుల బారిన ప్రజలు పడద్దని ఏఎస్ఐ సాయి బాబా తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు అనేక మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు గుర్తు తెలియని వ్యక్తులు తమ ఫోన్ ఓటిపి నెంబర్ చెప్పాలని పాన్ కార్డు ఆధార్ నెంబర్ చెప్పాలని ఫోన్లో ద్వారా మెసేజ్లు ఇస్తున్నారని అన్నారు. వాటి వల్ల మన ఖాతాలో ఉన్న డబ్బులను తీసుకునేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు ప్రజలు దీనిపై అప్రమత్తంగా ఉండి వారి బారిన పడద్దని సూచించారు. అలాంటి వాళ్ళ బారిన పడితే 1900కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు గౌస్ యాదయ్య యాదమ్మ ప్రజలు పాల్గొన్నారు.

అమ్రాబాద్ అడవికి రారాజు

- నల్లమల్లలో పులుల సంఖ్య పెంచేందుకు దోహదపడుతున్న ఫర్హా
- నేడు అంతర్జాతీయ పులుల దినోత్సవం
- సీసీ కెమెరా లభించిన ఫర్హా ఆడపులి



పులుల సంరక్షణ పై అవగాహన కల్పించడానికి ప్రపంచ వ్యాప్తంగా జూలై 29న అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుంది. అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో పులుల జీవన విధానం, పులుల సంఖ్య పెరగడానికి దోహదపడుతున్న ఆడపులి ఫర్హ పైన నవ తెలంగాణ ప్రత్యేక కథనం

నవతెలంగాణ- అచ్చంపేట

దేశంలో 51 టైగర్ రిజర్వు ఫారెస్ట్ లు ఉన్నాయి . రాష్ట్రంలో కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ రెండున్నాయి. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో 14 అటవీ రేంజిలు, నాగర్ కర్నూలు జిల్లాలో కోర్ ఏరియా 1750 చదరపు కిలోమీటర్లు, నల్గొండ జిల్లాలో 416 చదరపు కిలోమీటర్లు, మొత్తం కోర్ ఏరియా 2166 చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉంది. పులులు సంచరించే కోర్ ఏరియా విస్తీర్ణంలో చూస్తే ...అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ దేశంలో రెండవ అతిపెద్ద టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ గా గుర్తింపు పొందింది. అమ్రాబాద్ అడవికి రాణి ఆడపులి ఫర్హా.గా అటవీశాఖ అధికారులు గుర్తించారు. నల్లమలలో పులుల సంఖ్య పెరిగేందుకు ఆడపులి ఫర్హా వదపడుతుందని అధికారులు గుర్తించారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో 26 పులులు ఉన్నాయి అటవీశాఖ ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలులతో 22 పులులు గుర్తించారు. పాదముద్రల ద్వారా మరో నాలుగు పులులు ఉన్నట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. ఆడ పులి ఫర్హా . 2009లో మొదటి కాన్పులో రెండు పిల్లలకు జన్మనిచ్చింది ఇందులో ఒకటి ఆడ, ఒకటీ మగ పులి ఉన్నాయి. రెండు సంవత్సరాలు తల్లితో కలిసి ఉండి విడిపోయింది. ప్రస్తుతం లింగాల రేంజ్ లో తిరుగుతున్నాయి. ఫర్హా బిడ్డకు ఫారెస్ట్ అధికారులు ఏటిఆర్, ఎఫ్18 పేరును నామకరణం చేశారు. ప్రస్తుతం లింగాల రేంజ్ లో ఎఫ్ 18, 2021లో నాలుగు పిల్లలకు జన్మనిచ్చింది. ఇందులో మూడు ఆడ, ఒకటి మగ పులి పిల్లలు ఉన్నాయి.మళ్లీ ఆడపులి ఫర్హా 2022 సెప్టెంబర్ లో రెండో కాన్పులో 3 పులి పిల్లలకు జన్మనిచ్చింది. ఫర్హా బాద్ ఏరియాలో నివాస ఉంటుందని సీసీ కెమెరా ద్వారా ఫారెస్ట్ అధికారులు గుర్తించారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో ఫర్హాఆడపులి తన సంతతి ద్వారా పుల్ల సంఖ్యకు దోహదపడుతుందని అటవీశాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. నల్లమల లో పుల్ల సంరక్షణ కోసం గడ్డి జాతుల పెంపకం, 100 చెక్ డెంగులు, సాసర్ ఫీట్స్ 500 , సోలార్ బోర్ మోటర్లు 50, నిర్వహిస్తున్నారు. దేశంలోనే రెండో అతిపెద్ద టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో 100 పులులు నివాసం ఉండడానికి ఆస్కారం ఉన్నట్లు ఫారెస్ట్ అధికారులు వెల్లడిస్తున్నారు.





125 కెమెరాలతో పులుల పర్యవేక్షణ

రేంజ్ ఆఫీసర్ ,మన్ననూరు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో 125 కెమెరాలు ఏర్పాటు చేసి, పది పదిహేను రోజులకు ఒకసారి రికార్డులను పరిశీలిస్తున్నాం. పెరిగిన సాంకేతిక రంగాన్ని ఉపయోగించుకొని నల్లమల్ల అడవి ప్రాంతంలో ఎన్ని పులులు నివాసం ఉంటున్నా యని గుర్తిస్తున్నాం. పులుల సంరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నాం..

ఈశ్వర్ ఫారెస్ట్

పులుల ఆహారం పైన ప్రత్యేక శ్రద్ధ

నల్లమలలో పుల్ల జీవన విధానం పైన, అవి తీసుకునే ఆహారం పైన ప్రత్యేక శ్రద్ధ తీసు కుంటున్నాం. అడవిలో సంచరించే పులులు రోజువారీగా ఆహారంగా ఏ ఏ జంతువుల మాంసం తీసుకు ఒటున్నాయి. అనే అంశం పైన వాటి మూత్ర విసర్జన ద్వారా పరీక్ష చేసి తెలుసుకోవడం జరుగుతుంది. అదేవిధంగా పురుల ఆరోగ్య విషయంలో కూడా చాలా జాగ్రత్తలు వహించి ఎప్పటికప్పుడు వాటి ఆరోగ్య పరిశ్రమలు తెలుసుకోవడం జరుగుతుంది.

మహేందర్ రెడ్డి ,బయాలజిస్ట్.

ఉత్తమ పార్లమెంటేరియన్ జైపాల్ రెడ్డి : మంత్రి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



ఉత్తమ పార్లమెంట్రియన్ జయపాల్ రెడ్డి పేరు తెచ్చుకున్నారని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం, కేంద్ర మాజీ మంత్రి దివంగత ఎస్ జైపాల్ రెడ్డి 4వ వర్ధంతి సందర్భంగా మహబూబ్ నగర్ రూరల్ మండలం ధర్మాపూర్ వద్ద ఉన్న జేపీఎన్సీఈ కళాశాలలో ఆయన విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ మన జిల్లా నుండి రాజకీయాలలో అనేక ఉడదుడుకులను ఎదుర్కొని ఉత్తమ పార్లమెంటరీగా గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, జేపీఎన్సీఈ కళాశాల చైర్మన్ కేఎస్ రవికుమార్, ముడా డైరెక్టర్ అంజనేయులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకుపల్లి రాజేశ్వర్, కళాశాల యాజమాన్యం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

శాంతియుత మొహర్రంను నిర్వహించుకోవాలి

నవతెలంగాణ మిడ్జిల్



కులమతాలకతీతంగా నిర్వహిస్తున్న మొహర్రం పండుగను ప్రజలందరూ శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎంపీపీ సుదర్శన్, ఎస్సై రాములాల్ నాయక్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ అవరణలో మండల కేంద్రంతోపాటు బోయిన్పల్లి మున్నానూర్ , గ్రామాలకు చెందిన సర్పం చులు ఎంపీటీసీలు పండుగ నిరాహకులకు ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, జిల్లాలోనే అంగరంగవైభవంగా మొహరం పండుగను మిడ్జిల్ మండలంలో ని వివిధ గ్రామాల్లో ఎంతో ప్రత్యక్షతలతో జరుపు కుంటారని వారు తెలిపారు. అన్ని గ్రామల ప్రజలు యువకులు పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎలాంటి గొడవలకు తావివ్వరాదని అన్నారు. .ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారాయణరెడ్డి మిడ్జిల్ ఎంపీటీసీ గౌస్, వెంకట్ రెడ్డి, శ్రీనువాసులు, ప్రతాప్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, మల్లయ్య, వార్డు సభ్యులు గోపాల్ ముదిరాజ్, ,బంగారు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సురేష్, నాయకులు వెంకటయ్య, ,రాఫిక్,అశోక్ ,జగన్ ,అంజనేయులు, నర్సింహ,సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

పేదలను ప్రభుత్వమే ఆదుకోవాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ - జడ్చర్ల

వర్షాల వల్ల నిరాశ్రయులైన పేదలను ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి జగన్ అన్నారు. గత 12 రోజులుగా కురిసిన వర్షాల కారణంగా జడ్చర్ల మున్సిపల్ పట్టణం 5వ వార్డ్ నాగసాల గ్రామంలోఇండ్లు కూలిపోయిన మరియు శిథిలావస్థకు చేరిన ఇండ్లను సీపీఐ(ఎం) శాఖ ఆధ్వర్యంలో సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల కారణంగా ఇల్లు కోల్పోయిన వాళ్ళని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఇండ్లు కూలిపోయిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని, శిథిలావస్థకు చేరుకున్న ఇండ్లు వర్షాల కారణంగా కురుస్తున్న ఇండ్లను గుర్తించి ప్రభుత్వం లక్ష రూపాయలు పరిహారం ఇవ్వాలని పునరావాసాలు ఏర్పాటు చేయాలన్నారు. నూతనంగా ఇండ్లు కట్టించి ఇవ్వాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ లక్ష్మీనారాయణకి, మున్సిపల్ కమిషనర్ షేక్ మహమూద్‌కి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 15 రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న కనీసం ప్రజల కష్టాలను తెలుసుకోవడానికి ఐదవ వార్డు నాగసాలలో ప్రభుత్వ సంబంధిత అధికారులు చొరవ చూపలేకపోవడం చాలా బాధాకరమని ఆయన మాట్లాడారు. కావున అధికారులు ఇప్పటికైనా వర్షాల కారణంగా కూలిపోయిన ఇండ్లు శిథిలావస్థకు చేరిన ఇండ్ల బాధితులను ప్రభుత్వం గుర్తించి ఆర్థిక సహాయం అందించాలన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సీపీఐ(ఎం) మండల నాయకులు సత్తయ్య ,వార్డు శాఖ కార్యదర్శి పి సాయిలు ,పార్టీ సభ్యులు పి పరశురాం ,ఉపాల్గొన్నారు.

గ్రామ పంచాయతీలో ఫ్రైడే డ్రైడే నిర్వహణ



నవతెలంగాణ -రాజాపూర్

రాజాపూర్ గ్రామ పంచాయతీలో శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం, గ్రామ సచివాలయ మరియు వైద్య సిబ్బంది కలసి నిర్వహించారు. ఇటీవల వర్షాలు వస్తున్నందు వల్ల మలేరియా, డెంగ్యూ మొదలగు జ్వరాలకు కారకమైన దోమలు బాగా పెరిగే అవకాశం ఉన్నదని అవి వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని దోమల నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఎంపీఓ వెంకట్రాములు, గ్రామపంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ తెలిపారు. ఈ సీజన్లో వచ్చే డయేరియా అనగా నీళ్ల విరేచనాలు, వాంతులు మొదలగు వాటి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించాలని కోరారు. ఇల్లు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని,కాలువల్లో చెత్త వేయడం చేయకూడదని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు సావిత్రి, అమృత, సునీత, భాగ్య నర్సమ్మ తదితరులు ఉన్నారు.

ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- సర్పంచ్ రాధిక వెంకట్ రెడ్డి



నవతెలంగాణ- మిడ్జిల్

ప్రజలందరూ కూడా ఇంటి చుట్టూ పరిసరాలు కాలనీలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ రాధిక వెంకట్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో వార్డు మెంబర్లు గ్రామస్తులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మరుగుదొడ్లు, మురికివాడలు, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. సీజన్లో వచ్చే వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్షాపు నీరు మురుగు కాలువలో నీటి నిల్వ లేకుండా చూసుకునే బాధ్యత ప్రజలందరి పైన ఉందని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు.గ్రామాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయన్న, వార్డు సభ్యులు గోపాల్ ముదిరాజ్, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ కార్మికులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ రాజాపూర్

రాజపురం మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన గుడ్ల లక్ష్మమ్మ (49) అకస్మాత్తుగా కిందపడి చనిపోయారు. ఈ విషయాన్ని యువసేన సభ్యులు బీఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభిమాన్యు రెడ్డికి తెలిపిన వెంటనే వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించి అంత్యక్రియల ఖర్చులకు బాధిత కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, యూత్ వింగ్ అధ్యక్షులు బంగారి వెంకటేష్,చంద్రయ్య రిపోర్టర్, కృష్ణ, మాజీ వార్డ్ మెంబర్ నరసింహ, కావాలి రాజు, పోలేపల్లి నర్సింలు, నర్సింగరావు, సత్యం, ఎం నరసింహ, జీకే చిన్న జీ, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.



దళిత బంధుతో దర్జాగా బతుకుతున్నాం

- మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

వార్డు పర్యటనలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని వివేకానంద నగర్ కాలనీలో మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ నూర్ మసీద్ నుంచి పోలీసు లైన్ వైపు వస్తుండగా భవన నిర్మాణ పనులు చేస్తున్న కార్మికులు కనిపించారు. ఎక్కడి నుంచి వచ్చారు... పనులు ఎలా ఉన్నాయని మంత్రి వారిని అడిగారు. ప్రభుత్వం అందించిన దళిత బంధు పథకం ద్వారా సెంట్రింగ్ మెటీరియల్ తెచ్చుకుని చక్కగా ఉపాధి పొందుతున్నామని కొత్తపేట శేఖర్ మంత్రికి తెలిపారు. అన్ని ఖర్చులు పోను నెలకు కనీసం రూ 50 వేలు మిగులుతున్నాయని అన్నారు. ఒకప్పుడు కూలి పని చేసే దశ నుంచి నేడు దర్జాగా జీవించే స్థాయికి ఎదిగా మని ఇదంతా తెలంగాణ ప్రభుత్వం వల్లే సాధ్యమైందని తెలిపారు. తమకు దళిత బంధు పథకాన్ని అందించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. దళితులకు గతంలో ఏ ప్రభుత్వం కూడా ఈ స్థాయిలో సాయం చేయలేదని ఇదంతా ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనత అని దళిత బంధు లబ్ధిదారుడైన శేఖర్ తెలిపారు.



'స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి '

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని స్కూల్ స్వీపర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఘటన కోరారు. శుక్రవారం జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ స్వీపర్లు, సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని గత 33 రోజులు చేస్తున్నారని అన్నారు. సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదని వారు అన్నారు రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో స్కూల్ సీపర్లు రిలే దీక్ష చేస్తుంటే పట్టించుకోకుండా చూస్తుందని వారు విమర్శించారు. నెలకు 1623, 4000 రూపాయలతో స్వీపర్ల కుటుంబాల ఎట్లా గడుస్తాయని ఆ విమర్శించారు. రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున అధ్యక్షులు చేస్తామంటే రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్టు ఉంటుందన్నారు. ఆంధ్రా పాలనలో అన్యాయం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం తెచ్చుకుంటే తెలంగాణలో కూడా ఉమ్మడి రాష్ట్రంలో కన్నా అధ్వానంగా ఉందని విమర్శించారు. ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చంద్రాయుడు కార్యదర్శి బాలనాగయ్య రాములు బాలరాజు జయమ్మ కాజా పాషా మన్యం యాదయ్య రత్నమాల వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం జీపు యాత్ర

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్
- జడ్చర్ల కు చేరుకున్న సమరభేరి జీపు యాత్ర



జడ్చర్ల : విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఎస్ఎఫ్ఐ జీపు యాత్ర శుక్రవారం జడ్చర్ల కు చేరుకుంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతు విద్యా రంగ సమస్యల పరిష్కారం కొరకై 26 వ తేదీన నవపేట్ మండల కస్తూర్బా గాంధీ పాఠశాల నుంచి యాత్ర ప్రారంభించామన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న 17 మండల కేంద్రాల లో ఈ యాత్ర కొనసాగుతుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, సంక్షేమమే తమ ధ్యేయంగా ప్రకటించింది. కానీ అధికారం చేపట్టి నేటికి 9 సంవత్సరాలు పూర్తి అవుతున్న ఈ జిల్లాలో అధికారులు ఉన్న సంక్షేమ హాస్టల్స్ విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేసిన పరిస్థితి లేదన్నారు. రోజురోజుకు నిత్యావసర ధరలు మాత్రం ఆకాశాన్నంటుతున్నాయి కానీ పేద విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం లేదని ఆరోపించారు . ప్రభుత్వ విద్యా సంస్థలో మరింత దారుణంగా తయారు చేశారని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనీస వసతులు కూడా లేవని పేర్కొన్నారు. జిల్లాలో కొత్తగా ప్రారంభించిన గురుకులాలకు ఇప్పటికి సొంత భవనాలు లేవు. అద్దె భవనాలలో అరకొర వసతులతో నడుస్తున్నాయి. గత అనేక సంవత్సరాలుగా అద్దె భవనాలలో అరకొర కాలేజీ హాస్టల్స్ కూడా సొంత భవనాలు లేవు. కొన్నింటిల్లో లెక్చరర్స్, ఉపాధ్యాయులు, వార్డెన్స్ కూడా లేదు. వందల సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మంో్రపక్క, ప్రభుత్వం విద్యను బలోపేతం చేయాలని మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. విద్య వ్యవస్థ పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదో తెలుస్తున్నది.విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కురుమూర్తి ,ఎస్ఎఫ్ఐ నాయకులు ఈ యాత్రలో నాయకులు అధ్యక్షుడు భరత్ నాయకులు మణికంఠ రాధిక మమత శ్రీనాథ్ మణికంఠ కార్తీక్ దస్తప్ప తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

'ఈ పార్లమెంటు సమావేశల్లోనే వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి '

నవ తెలంగాణ -మిడ్జిల్



ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలని లేని పక్షంలో మాదిగల సత్య ఏమిటో బిజెపి ప్రభుత్వానికి చూపిస్తామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగ అన్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగలను చైతన్యం చేయడానికి మండలంలోని వస్పు ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఎంఆర్పిఎస్ కార్యకర్త సమావేశానికి ఆయన ముఖ్య పాల్గొని మాట్లాడారు. ఈ నెల 30న జడ్చర్లకు మందకృష్ణ మాదిగ వస్తున్నారని గ్రామంలోని మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలు రాజకీయ లకు అతీతంగా తరలివచే తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత సాధించుకునే ఆశయ సాధనలో అంతిమ యుద్ధానికి మాదిగ మాదిగలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బిజెపి నేతలు ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాటలు చెప్తున్నారే గానీ చేతల్లో చిత్తశుద్ధి చూపడం లేదని అన్నారు. పది యేళ్ల దేశంలో సంపూర్ణ మెజారిటీతో అధికారం కలిగి ఉండి కూడా వర్గీకరణ బిల్లు పార్లమెంట్ లో పెట్టకపోవడం దారుణమని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేయకపోతే బీజేపీని మాదిగలతో పాటు ఇతర కులాల ప్రజలూ నమ్మరు అని అన్నారు.కనుక తక్షణమే వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కీలక సమయంలో ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ పార్టీ వర్గీకరణకు మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు . మాదిగల పక్షాన నిలబడి కేంద్ర ప్రభుత్వం మీద ఎస్సీ వర్గీకరణ కోసం ఒత్తిడీ తేవడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ తన వైఖరిని మార్చుకోవాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం ఆగస్టు చివరి వారంలో ఛలో హైదరాబాద్ పేరుతో లక్షలాది మందితో మాదిగల విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నామని, మాదిగలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు మహేందర్, నగేష్, ఆనంద్, జె రాజ్,చెన్నయ్య,క్రాంతి, శ్రీకాంత్,ప్రశాంత్, ఇస్తారీ,వంశీ,పెంటయ్య, అనిల్, అంజనేయులు, రాజు గణేష్, హేమంత్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

'జిల్లా అభివృద్ధికి జైపాల్ రెడ్డి సేవలు మరువలేనివి '

నవ తెలంగాణ మహబూబ్ నగర్



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు ఎస్.జైపాల్ రెడ్డి కీలకపాత్ర పోషించారని డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మాజీ కేంద్రమంత్రి ఎస్.జైపాల్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ జైపాల్ రెడ్డి పార్లమెంట్ సమావేశాల్లో తన ప్రసంగాలతో ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచినట్లు గుర్తు చేశారు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా నిలిచారని అన్నారు. కేంద్రమంత్రిగా జైపాల్ రెడ్డి ఉమ్మడి జిల్లా అభివృద్ధికి అనేక నిదులు కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాయి బాబా, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి.ఫయాజ్, నాయకులు వెంకటయ్య. నాగరాజు, అనిల్ రెడ్డి, సిరాజ్, ఫక్రు, మురళి, అష్న జగదీష్, శంకరయ్య, చంద్రమౌళి, అలీ, రాంచంద్రయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

'జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి '

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

హక్కుల కోసం సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి శుక్రవారం జిల్లా పంచాయతీ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కేజీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కుర్మయ్య, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు మాణిక్యరాజు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో గత 23 రోజులుగా గ్రా గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వ అధికారులు ఇప్పటిదాకా కార్మికుల సమస్యల గురించి కార్మికుల సమస్యల కోసం పరిష్కరించాలని ఆలోచన కూడా ఈ ప్రభుత్వం చేయలేదన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలన్నారు. అర్హత బిల్ కలెక్టర్లుగా, కరోబార్లను సాయ కార్యదర్శులుగా గుర్తించాలన్నారు. పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. జీపీకార్మికుల సమ్మె వల్ల గ్రామాలలో అపశుభ్రంగా మారాయని ప్రజలు రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయన్నారు. తక్షణమే గ్రౌండ్ లెవల్ లో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమ్మె విరమింప చేసేందుకు చర్యలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు , ఆది విష్ణు, సురేషు తదితరులు పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ



చిన్నంబావి : మండల పరిధిలోని గడ్డ బసాపురం గ్రామంలో గ్రామపంచాయతీ భవనం నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. భవన నిర్మాణానికి మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) ఆధ్వర్యంలో రూ.20లక్షల ఫండ్స్‌ను కేటాయించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ సోమేశ్వరమ్మ పాల్గొని మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతిపక్ష వారు పనిగట్టుకొని అభివృద్ధిని జరగకుండా వారి స్వార్థం కొరకు ఆటంకం కల్పిస్తారన్నారు. గ్రామ ప్రజలు గ్రామాభివృద్ధిలో పాల్గొని ప్రభుత్వం నుంచి వచ్చే ఏ నిధులైనా ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మందాడి సత్యరాణి, ఉపసర్పంచ్ మండల సర్పంచ్‌ల అధ్యక్షుడు, వెల్టూరు సర్పంచు పల్లె మధు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మద్దిలేటి, గూడెం సర్పంచ్ చక్రవర్తి, బెక్కెం సర్పంచ్ బోరెల్లి, పద్మ గట్టయ్య, గ్రామసెక్రెటరీ రమేష్‌రెడ్డి, పాల్గొన్నారు.

కల్తీలేని ఆహారాన్ని తీసుకోవాలి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి : కల్తీలేని ఆహారాన్ని ప్రజలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి పట్టణ కేంద్రంలో ఆయిల్ ఫెడ్ సంస్థ వారి విజయ వంటనూనెల విక్రయ కేంద్రాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డిలు శుక్రవారం పాల్గొని ప్రారంభిచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మనం తీసుకునే ఆహారం ఎదో రకంగా కల్తీ ఉంటుందన్నారు. జిల్లా ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలనే ఉద్దేశంతో చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి విజయ వంటనూనెల రిటైల్ ఔట్‌లెట్ నిర్మించటానికి స్థలం కావాలని అడగగానే వెంటనే పట్టణ కేంద్రంలో స్థలాన్ని కేటాయించామన్నారు. పట్టణ నడబొడ్డున ప్రభుత్వ రంగ సంస్థ యొక్క ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలు కూడా రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ యొక్క విజయ వంట నూనెలు, వంట సరుకులు వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుంటే భవిష్యత్తులో ప్రైవేటు సంస్థల అరాచకాలకు అడ్డుకట్ట వేయవచ్చన్నారు. అనంతరం ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ రిటైల్ ఔట్‌లెట్‌కు స్థలం అడగగానే కేటాయించిన మంత్రికి, స్థానిక మున్సిపల్ చైర్మన్‌కు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి చేతుల మీదుగా రిటైల్ అవుట్ లెట్ ప్రారంభించడం శుభ పరిణామం. పట్టణ ప్రజలే కాకుండా చుట్టుపక్కల ప్రజల కూడా కల్తీ లేని విజయ వంట నూనెలు, వంట సరుకులను వాడాలన్నారు. వంటనూనెలతో పాటు శుద్ధమైన కిన్నెర తాగునీరు రిటైల్ ఔట్‌లెట్‌లో అందుబాటులో ఉంటుందన్నారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని రీటైల్ ఔట్‌లెట్‌లను ప్రారంభిస్తామన్నారు. అనంతరం వనపర్తి సమీపంలోని చిట్యాల వ్యవసాయ మార్కెట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వీధి లైట్లు, ట్రాన్స్ ఫార్మర్లను రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ ఎండి సురేందర్, జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ తిరుమలేష్ రెడ్డి, మేనేజర్ జె.సత్యనారాయణ, మార్కెట్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మున్సిపల్ కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

నిరాశ్రయులను ఆదుకోవడంలో విఫలం : సీపీఐ



వనపర్తి : వారం రోజులుగా కురుస్తున్న తుఫాను వర్షాలకు ఇండ్లు పడిపోయి నిరాశ్రయులైన ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని, వెంటనే సహాయం అందించి ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కె.విజయ రాములు డిమాండ్ చేశారు. శుక్రవారం వనపర్తి సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం103 ఇండ్లు పడిపోయినట్టు లెక్కలు చెబుతున్న 150కి పైగా ఇల్లు పడిపోయాయని తెలుస్తోందన్నారు. ఇప్పటివరకు వారికి సహాయం అందించకపోవడం దారుణమన్నారు. ప్రతి ఇంటికి తక్షణ సహాయంగా రూ.20వేల నగదు, 50కిలోల బియ్యం దుస్తులు అందించాలన్నారు. గత ప్రభుత్వాలు ఇల్లు కూలిపోయిన కాలిపోయిన కొంత నగదు, బియ్యం, దుస్తులు, వంట పాత్రలు తక్షణ సహాయంగా అందించాయన్నారు. ఈ ప్రభుత్వం ఆ బాధ్యతను విస్మరించిందని విమర్శించారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం కూలిపోయిన 103 ఇండ్లు, శిథిలావస్థ లో ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించిన 32 ఇండ్ల స్థానంలో గృహలక్ష్మి, డబుల్ బెడ్ రూమ్ పథకాల కింద ఇండ్లను మంజూరు డిమాండ్ చేశారు.

ఆగస్టు 7న చలో కలెక్టరేట్..

ప్రభుత్వ హామీలన్నీ వెంటనే అమలు చేయాలని ఆగస్టు 7న ఛలో కలెక్టరేట్ చేపట్టనున్నట్లు విజయరాములు తెలిపారు. సేవ్ ఆర్టీసీ నినాదంతో వనపర్తిలో త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. గస్టు 5న బీహెచ్‌పీఎస్ జిల్లా మహాసభలు ఆత్మకూరులో నిర్వహిస్తామన్నారు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం విస్తృత సమావేశం, సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.కళావతమ్మ, జె.చంద్రయ్య, అబ్రహం, రాబర్ట్, డంగు కుర్మయ్య, రవీందర్, మశప్ప, నరసింహ శెట్టి, మోష, జె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు రెడ్‌క్రాస్ భరోసా



ఆత్మకూరు : అమరచింత పట్టణంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు, ఈదురు గాలకు గుడిసెల్లో నివాస ఉంటున్న పేద కుటుంబాలకు రెడ్‌క్రాస్ సొసైటీ వారిచే గుడిసెలపై కప్పుకునేందుకు తాట్‌పాల్ కవర్‌లను అందజేశారు. ఈ సంద ర్భంగా సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలంపాష మాట్లాడుతూ వర్షా కాలంలో నిరాశ్రయులైన పేదలకు, బాధితులకు అండగా రెడ్‌క్రాస్ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అమరచింత మాజీ సర్పంచ్ ఎల్.గోపాల్ సిద్ధు, చిన్న రమేష్, రాయప్ప, భాస్కర్, ఒగ్గు రవి, తదితరులు పాల్గొన్నారు.

'మేరీ మట్టి-మేరా దేశ్' ప్రచారం నిర్వహించాలి

- కాన్ఫరెన్స్‌లో కేంద్ర హోం శాఖ కార్యదర్శి విజయ్ తివారీ





వనపర్తి : స్వాతంత్ర్య అమృత్ మహోత్సవం ముగింపు కార్యక్రమాల్లో భాగంగా ఆగస్టు 9 నుంచి 30 వరకు భారతదేశ వ్యాప్తంగా 'మేరీ మట్టి-మేరా దేశ్' ప్రచారం ఘనంగా నిర్వహించాలని కేంద్ర హోం శాఖ కార్యదర్శి విజయ్ తివారీ సూచించారు. శుక్రవారం న్యూఢిల్లీ హోం శాఖ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, కలెక్టర్లు, డీఆర్‌డీఓలు, డీపీఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 'మేరా మట్టి-మేరా దేశ్' కార్యక్రమ నిర్వహణపై పలు సూచనలు చేశారు. స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో మహానుభావులు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగం చేశారని, అదేవిధంగా స్వాతంత్ర్యానంతరం దేశ రక్షణ కోసం ఎందరో జవాన్లు అమరవీరులు అయ్యారు. అమరవీరులు, స్వాతంత్ర్య సమరయోధుల స్మారకార్థం దేశంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో, అన్ని మున్సిపాలిటీల్లో ఆగస్టు 9 నుండి 30 వరకు 'మేరీ మట్టి-మేరా దేశ్' ప్రచారం నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. 'మేరి మట్టి మేరా దేశ్' క్యాంపెయిన్ కింద నిర్వహించే కార్యక్రమాల్లో లక్షలాది మంది స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరుల పేర్లతో కూడిన శిలాఫలకాలు ఏర్పాటు చేసి వారి కుటుంబాలను సత్కరించాలని సూచించారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ స్థాయి కార్యక్రమాలు ఆగస్టు 9 నుండి ఆగస్టు 15, 2023 వరకు జరుగుతాయన్నారు. ఇందులో ప్రతి గ్రామంలో వీరుల బ్యానర్లు రూపొందించి నివాళులర్పించాలి. అక్కడే యువత తమ చేతిలో మట్టి పట్టుకొని రూపొందించిన పంచప్రాణ శపథం చేయాలి. సెల్ఫీలు దిగి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ ప్రచారం కింద వసుధ వందనంలో 75 మొక్కలు నాటాలని సూచించారు. దీంతో పాటు గత సంవత్సరం మాదిరిగానే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కింద ఆగస్టు 13 నుండి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి, ప్రతి గ్రామం నుంచి తీసిన మట్టి కలశాలను రాజధాని ఢిల్లీకి పంపించాలి. అనంతరం ప్రధాన కార్యక్రమం 2023 ఆగస్టు 27-30 మధ్య న్యూఢిల్లీలో జరుగుతుందనీ తెలియజేశారు. వనపర్తి జిల్లా నుండి పీడీ డీఆర్‌డీఓ నర్సింహులు, డీపీఓ సురేష్, డీపీఆర్‌ఓ సీతారాం, ఎన్ఐసీ సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

- సమ్మెలో పాల్గొన్న సీఐటీయూ నాయకులు



నవతెలంగాణ-వనపర్తి

గ్రామపంచాయతీల్లో ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. గోపాల్‌పేటలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారానికి 23వ రోజుకు చేరింది. ఈ సమ్మెలో సీఐటీయూ, ఇఫ్టు, ఏఐటీయూసీ, కారోబార్, బిల్ కలెక్టర్ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరుగతున్న సమ్మె శిబిరానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు హాజరై స్థానిక సంస్థలపైన ఇన్‌ఛార్జి ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ మండలంలోని అన్ని గ్రామాలలో 12గంటలు గ్రామపంచాయతీ కార్మికులచే పనిచేస్తున్నారని, కార్మిక చట్టప్రకారం 8గంటలు పని చేయించాలని డిమాండ్ చేశారు. ఏడాదికి రెండు జతల యూనిఫాంలు ప్రతి సంవత్సరం ఇవ్వాల్సి ఉండగా గోపాల్‌పేట, ఏదుట్ల తప్ప మిగతా అన్ని గ్రామాల్లో కేవలం ఒక జత మాత్రమే ఇచ్చారని, రెండు జతల యూనిఫాంలు ఇవ్వాలని కోరారు. సబ్బులు, నూనెలు ప్రతి నెల ఇవ్వాల్సి ఉండగా ఏదో ఉత్సవాల సందర్భంగా మాత్రమే ఇస్తున్నారని, నెలనెలా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు ప్లాస్టిక్ ఏరుకొచ్చి అమ్మిన డబ్బులు పంచాయతీ కార్యదర్శులు అడగటం అన్యాయమన్నారు. బూట్లు, గ్లౌజులు ఇతర సేఫ్టీ పరికరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేని పద్ధతుల్లో ఒక అగ్రిమెంటు పత్రాన్ని తయారు చేసి 11నెలలకే మల్టీపర్పస్ వర్కర్ పద్ధతి మీకు ఉంటుందని, మేము చెప్పినట్టు వినకపోతే తొలిగించే అధికారం మాకు ఉంటుందని పోల్కేపాడ్ కార్యదర్శి సంతకాలు చేయమని అడగటం అన్యాయమన్నారు. వెంటనే పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 23రోజులవుతున్న పంతాలకు పోతూ సమ్మె విరమించేందుకు చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం జేఏసీతో చర్చలు జరిపి న్యాయమైన కోరికలు పరిష్కారం చేసి వాటిని పరిష్కరించి సమ్మె విరమింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల నాయకులు యాపచెట్టు సుధాకర్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏదుట్ల కురుమయ్య, గోపాల్‌పేట కురుమయ్య, మండల అధ్యక్షులు, నాయకులు నరేష్, రాజు, కార్యదర్శి, చెన్నమ్మ, దర్గమ్మ, కవిత, తదితరులు పాల్గొన్నారు.





సమస్యలు పరిష్కరించకపోతే ప్రగతి భవన్ ముట్టడి..

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పట్టించుకోకపోతే ప్రగతి భవన్ ముట్టడిస్తామని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు హెచ్చరించారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 23వ రోజుకు చేరిన సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మద్దిలేటి, జీపీ కార్మిక సంఘం నాయకులు రామచంద్రయ్య ఏం.రాజు నాయక్, ఎం.హనుమంతు, ఎం.పెంటయ్య, ఎం.రాములు, దేవన్న, నారమ్మ, చిన్నపాక లక్ష్మి, యాదయ్య, బి.రాములు పాల్గొన్నారు.

కొత్తకోటలో.. : కొత్తకోట గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో రాస్తారోకోను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కే.వెంకటయ్య పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాగేష్, సహదేవుడు, తిరుపతయ్య, అశోక్, రాములు, సాయిలు, శాంతన్న, ఉషన్న, మేరమ్మ, గోవిందమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్‌లో.. : పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న సమ్మె శుక్రవారానికి 23వ రోజుకు చేరింది. పాన్‌గల్ మండలలో నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ సమ్మెను వనపర్తి జిల్లా సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షులు ఎం.బాల్యానాయక్ సంపూర్ణంగా మద్దతు ఇచ్చి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాము, నాగన్న, లాలు, గోపాల్, అంజన్ రెడ్డి, కారోబార్ కాశీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

విలీన గ్రామాలకు టౌన్ కరెంటుకు కలపాలి



వనపర్తి : వనపర్తి మున్సిపల్ పరిధిలో రూరల్ ఏరియా కరెంటును తొలగించి టౌన్ పరిధిలోని కరెంటు కనెక్షన్లు ఇవ్వాలని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయమై కరెంటు ఆఫీస్‌లో డీఈ, అసిస్టెంట్ ఏఈ రాజయ్యగౌడ్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్‌యాదవ్ మాట్లాడుతూ వనపర్తిలో ఉన్న 33 వార్డులను చేసినప్పుడు విలీన గ్రామాలను కలుపుకొని పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాలకు మున్సిపాలిటీ టాక్స్‌లు, కరెంటు చార్జీలు టౌన్‌కు సంబంధించినవి పెంచారన్నారు. కానీ అధికారులు సౌకర్యాలు మాత్రం గ్రామాలకు సంబంధించిన సౌకర్యాలే ఉంచుతూ వీరిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. అధికారుల అలసత్వంతో విలీనగ్రామాల్లో ఎప్పుడంటే అప్పుడు కరెంటు పోతూ ప్రజలకు అసౌకర్యం కలుగుతుందన్నారు. చాలాకాలంగా రూరల్‌లో కరెంటు పోతే ఏఈకి ఫోన్ చేసిన ఎత్తకపోవడంతో కరెంటు కష్టాలతో ఈ ఆరు, ఏడు విలీన గ్రామాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. పట్టణంలో 24గంటలు కరెంటు వస్తున్నా, అంగట్లో అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని ఉన్నట్లు అధికారుల అలసత్వంతో కరెంటు రావడం లేదన్నారు. వెంటనే ఎస్ఈ, డీఈలు కరెంటు ఏర్పాటు చేసి వారి కష్టాలను తొలగించాలన్నారు. లేకపోతే గ్రామీణ కరెంటు 30 రూపాయలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలో వీలీన గ్రామాలు కలిపినప్పటి నుండి పోలీస్ స్టేషన్‌లో రూరల్, మున్సిపాలిటీలో రూరల్, కరెంట్ ఆఫీస్‌లో రూరల్, అంటూ ప్రజలను విసిగిస్తున్న అధికారులు మాకు టాక్సీలను తగ్గించండి లేదా సౌకర్యాలను పెంచండి అంటూ, సంబంధిత జిల్లా కలెక్టర్‌కు, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డిని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

ఆత్మకూర్ : మండల పరిధిలోని జూరాల గ్రామంలో శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సూచన మేరకు వైద్యశాఖ వారి ఆధ్వర్యంలో హిజ్రాలు వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభుయే అవకాశం ఉన్నందున పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యాలతో పాటు విషజ్వరాలు వస్తాయిని, చుట్టూ పరిసరాలు పరిశుభ్రం గా ఉంచుకోవాలన్నారు. అలాగే దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య శాఖ వారి టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశారని అట్టి నెంబర్ 7386 994079, కు సంప్రదించాలని పేర్కొన్నారు .ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహిముద ,పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ ,ఆరోగ్య సూపర్వైజర్ సురేందర్ గౌడ్, గోపాలమ్మ, సత్యమ్మ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత లోపించిన మినీ ట్యాంక్ బండ్ పనులు



వనపర్తి : జిల్లా కేంద్రంలో మర్రికుంట చెరువు మినీ ట్యాంక్ బండ్ పనులు నాణ్యత లోపించిందని మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి విమర్శించారు. మర్రికుంట పడుతున్న మినీ ట్యాంక్ బండ్‌ను శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి రాజకీయ నాయకులు తమ స్వప్రయోజనాల కోసం నియోజకవర్గంలో పనులు చేస్తున్నారని విమర్శించారు. ట్యాంక్‌బండ్ పనులు నాణ్యత లోకంలో ఉన్నాయన్నారు. చేపట్టిన పనుల్లో అంతా తమ వర్గంతో పాటు యంత్రాలు కొనుగోలు చేసి డబ్బులు దండుకున్నారన్నారు. కానీ వనపర్తిలో కనిపించిన ప్రతి చెరువును ట్యాంక్ బండ్ చేసి డబ్బులు దండుకోవడమే పనిగా పెట్టుకున్నారని చిన్నారెడ్డి విమర్శించారు. నిన్న మొన్న కురిసిన వర్షాలకి చెరువు కట్టలన్ని నెలలు వారాయన్నారు. ఇలా నాసిరకం పనులతో చేపట్టిన చెరువు కట్టల పనులు ప్రమాదాలు సంభవిస్తే చెరువు కింద ఉన్న ఊరికి నష్టం వాటిల్లుతుందన్నారు. అభివృద్ధి పనులకు పుట్టలన్ని తవ్వి మట్టిని అమ్ముకున్నారన్నారు. వనపర్తి జిల్లా కేంద్ర ప్రజల కోసం తాను జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాలు అందజేస్తానని, చేపట్టిన పనులపై ఎంక్వయిరీ చేయాలని కలెక్టర్‌ను కోరుతామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, మత్స్యకార జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సమ్మర్ మియా, మాజీ ఉపసర్పంచ్ చీర్ల జనార్దన్, మాజీ సర్పంచ్ సురేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్ యాదవ్, మెంటపల్లి రాములు భాస్కర్ ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు రోహిత్, పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరసింహ, రాంజీ నాయక్, రాములు, ఆంజనేయులు, రాజు, తిరుమలేష్, గోపాల్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జైపాల్ రెడ్డి వర్ధంతి

కొత్తకోట : మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం దివంగత సూదిని జైపాల్‌రెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సూదిని జైపాల్ రెడ్డిని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె పాగు ప్రశాంత్, ధన్వాడ బాలస్వామి, మాజీ ఉపసర్పంచ్ బోయాజ్, సలీం ఖాన్, గొల్ల బాబు, కృష్ణా రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, 6వ వార్డ్ ఇన్‌ఛార్జీ కుర్మన్న, కృష్ణ య్య, శంతయ్య, ఇసాక్, జాను, జే.బాబు, వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగ రపు బీచుపల్లి, రవి, గుంత రమణ, కౌన్సిలర్ నాగన్న, అతిక్, జేసీబీ రాములు, బాల్‌రెడ్డి, 11వ వార్డ్ ఇన్‌ఛార్జీ యన్.నాగబాబు, ముజీబ్, యూత్ కాంగ్రెస్ శ్రీకాంత్, ముస్తఫా, ప్రతాప్ రెడ్డి, దిలీప్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, కొమ్ము క్రాంతి, శ్యామ్, రఘు, కాంగ్రెస్ సోషల్ మీడియా బొందల ప్రశాంత్ పాల్గొన్నారు.

దాడులను ఖండించండి

పానగల్ : మణిపూర్ రాష్ట్రంలో గిరిజన తెగలపై జరుగుతున్న దాడులను ఖండించాలని రేమద్దుల సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం పాలనలో రోజురోజుకు హింసాత్మకమైన ఘటనలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో గిరిజల మధ్య చిచ్చుపెట్టి గిరిజన తెగుల పై అత్యాచారాలు, హత్యలు మరణ ఖండాలు జరుగుతున్నప్పటికీ స్పందించని మణిపూర్ రాష్ట్ర సీఎం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో జరుగుతున్న దాడులను అరికట్టి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి సంఘటన జరగకుండా గిరిజలకు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు మల్లేష్ బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.


అప్రజాస్వామ్య బద్ధంగా విద్యాశాఖ నోటీసులు : ఎస్ఎఫ్ఐ

వనపర్తి : విద్యాలయాల్లో సమస్యలు పరిష్కారం చేయకుండా బయట వ్యక్తులు రావొద్దని నోటీసులు ఇవ్వడం సరికాదని భారత విద్యార్థి వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం ఆది శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. . తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కూడా ఇలాంటి నిర్ణయాలు చేయలేదని విమర్శించారు. ఎక్కడ సమస్యలు పరిష్కారం చేయకుండా, విద్యార్థి సంఘాలు ప్రశ్నించొద్దని నిర్బంధం చేయాలనిచూడడం దుర్మార్గమన్నారు. తక్షణమే నోటీసులు వెనక్కి తీసుకోవాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ ఎఫ్ ఐ అధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని ప్రకటనలో పేర్కొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

కొత్తకోట : మండల పరిధిలోని కనిమెట్ట గ్రామం పెంటయ్య యాదవ్ ప్రమాదవశాత్తు మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేష్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సూచన మేరకు రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. వీరితో పాటు గాదం పరమేష్, నరుకుల బాలన్న, గడువుల బాలరాజు, రామచంద్ర, సురేష్, పర్వతాలుయాదవ్, అంజలన్నయాదవ్, మన్నెం కొండ, కురుమూర్తి మేస్త్రి, రాములు, బాబు, శివయాదవ్, నరసింహ, వెంకటన్న ఉన్నారు.

తాగునీటి బోర్ల మరమ్మత్తులు



ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలోని బీసీ కాలనీ 6వ వార్డులో శుక్రవారం ప్రజలకు మంచినీటిని అందించేందుకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి సూచన మేరకు కౌన్సిలర్ గడ్డమీది యాదమ్మ ఆంజనేయులు, కాలనీలో రెండు తాగు నీటి బోర్లను మరమ్మత్తులు చేయించారు. కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు, మునిసిపల్ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వీపనగండ్ల : మండల పరిధిలోని గ్రామాలలో వర్షాలు కురుస్తున్న సందర్భంలో సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు, వైద్య సిబ్బందికి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎవరైనా జ్వరం, జలుబు, అనారోగ్యానికి గురైతే వారి ఇంటికి వెళ్లి ఉచితంగా మందులు పంపిణీ చేయాలన్నారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు కూడా చేయాలన్నారు. ఇళ్ళ ముందు మురుగునీరు నిల్వ ఉండకుండా తగు జాగ్ర త్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ హిమ వర్ధన్, సూపర్వైజర్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి


పెబ్బేరు : వర్షాలకు నష్టపోయిన బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ డిమాండ్ చేశారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇన్చార్జి మాణిక్రావు ఠాక్రే టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు డాక్టర్ జి.చిన్నారెడ్డి మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి పిలుపుమేరకు శుక్రవారం పెబ్బేరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కారపాకుల వెంకట్రాములు నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ నిరంతరం కురుస్తున్న వర్షాలతో పట్టణ గ్రామాలలో నివసిస్తున్న పేదల ఇల్లు అకస్మాత్తుగా కూలిపోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వారికి పునరావాసాలు ఏర్పాటు చేయాలన్నారు. ఉమ్మడి పెబ్బేరు మండలంలో శేరిపల్లి, వెంకటాపురం, శ్రీరంగాపురం, పాతపల్లి, రామేశ్వరం, సూగూరు, జానపేట, తదితర గ్రామాలలో పంటనష్టం వాటిలిందని వెంటనే ప్రభుత్వం వారి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా కాంగ్రెస్ శ్రేణులు బాధితులను ఆదుకోవాలన్నారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటసాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మన్యం, శ్రీరంగాపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్ యాదవ్, జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ చంద్ర శేఖర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్ సాగర్, మైనార్టీ జిల్లా నాయ కులు ఎం.డి షకీల్, మాజీ డైరెక్టర్ రాములు, చందు, ప్రణీత్ పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణాలపై సమాధానం చెప్పాలి : కాంగ్రెస్



ఆత్మకూరు : నాసిరకం రోడ్ల నిర్మాణాలపై సంబంధిత అధికారులు, నాయకులు సమాధానం చెప్పాలని టీపీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్ డిమాండ్ చేశారు. ఆత్మకూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు, అమరచింత మండల పరిధిలో టూరిజం స్థలంగా పేరుగాంచిన జూరాల ప్రాజెక్టు నిండు తున్న సందర్భంగా రాష్ట్ర నలుమూలు, ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు జూరాల ప్రాజెక్టును సందర్శిస్తారు. గతంలో మస్తీపురం నుండి జూరాల ప్రాజెక్టు వరకు రూ.11 కోట్ల కృష్ణ పుష్కరాలు సందర్భంగా మంజూరైనవి. కానీ కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేయలేదు. అలాగే ఆత్మకూరు హెచ్‌పీ పెట్రోల్ పంపు నుండి మూలమల్ల నందిమల్ల మీదుగా ప్రాజెక్టు వరకు రూ.8కోట్ల, మొత్తం రూ.19కోట్ల కాంట్రాక్టర్లకు ఇచ్చినారు. కాంట్రాక్టర్లు డబ్బులు తీసుకొని పనిచేయడం లేదా, లేక ప్రభుత్వం నుంచి డబ్బులు మంజూరు చేయలేదా అనే విషయంపై స్థానిక శాసన సభ్యులు సమాధానం ఇవ్వాలన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు కూడా విన్నవిస్తామన్నా రు. ఒకవేళ కాంట్రాక్టర్లు డబ్బులు తీసుకొని పనిచేయకపోతే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తమ నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయంపై వారంరోజుల్లో స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సమాధానం చెప్పాలని, లేనిచో ఆత్మకూరు, అమరచింత మండలాలను కాంగ్రెస్ కార్యకర్తలతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆత్మకూరు మండల అధ్యక్షుడు పరమేష్, జిల్లా ఉపాధ్యక్షులు గంగా ధర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్, కిసాన్ సెల్ అధ్యక్షులు వినయ్ కుమార్ రెడ్డి, అమరచింత మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్‌కుమార్, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గడ్డం శ్రీకాంత్, రహీం దర్, లక్ష్మన్న, బుచ్చన్న, వెంకటన్న, మధు, శ్రీను, రవి, ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అడవిగా మారిన పల్లె ప్రకృతి వనం



రేవల్లి : మండల కేంద్రంలో పల్లె ప్రకృతి వనాలకు తెలంగాణ రాష్ట్ర అటవీ విస్తీర్ణత శాతం పెంపొందించడానికి హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 2022లో ప్రకృతి వనాల కోసం నాగపూర్ గ్రామంలో సుమారుగా 12వేల కానుగ మొక్కలు నాటారు. ప్రస్తుతం అవి దట్టమైన అడవి పోదాలుగా మారింది. ఈ ప్రకృతి వనంలో కంప చెట్లు, రేగు చెట్లు, తంగడి చెట్లు, కలుపు మొక్కలు పెరిగాయి. చీకటి పడితే అడవి పందులు, పాములు పొదల నుంచి ఇండ్ల మధ్యలోకి వస్తున్నాయని, దీనిపై గ్రామ పంచాయతీ వారికి చెప్పగా, ఇప్పుడే జేసీబీతో ఇంటి చుట్టూ సమస్యగా మారిన చెట్ల కొమ్మలను, చెట్లను తొలిగిస్తామని కబుర్లు చెపుతున్నారు అని సమస్యలకు గురవుతున్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే చర్య తీసుకోవలని కోరుతున్నారు.

శివాలయం నిర్మాణానికి విరాళం

పెద్దమందడి : పెద్దమందడి మండల పరిధిలోని దొడగుంటపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం గ్రామపెద్దలు వనపర్తి నియోజకవర్గ నేత మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా గ్రామప్రజల కోరిక మేరకు శుక్రవారం శివాలయం నిర్మాణం కోసం రూ.3లక్షల విరాళాన్ని వెల్టూర్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ద్వారా గ్రామపెద్దలకు అందించారు. గ్రామస్తులు మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పి.వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, జానకి రాములు, నర్సింహా రెడ్డి, సుదర్శన్, గోవింద్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, రాజశేఖర్ శెట్టి, రాములు, నారాయణ రెడ్డి, నిరంజన్, భగవంతు రెడ్డి పాల్గొన్నారు.



నవతెలంగాణ

నాగర్‌కర్నూల్

3

శనివారం 29 జూలై 2023

డ్రం సిడర్ పద్ధతి రైతులకు లాభదాయకం

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండలంలోని రైతులు డ్రమ్స్ లీడర్ పద్ధతి అనుసరించి వరి సేద్యం చేస్తే లాభదాయకమని వ్యవసాయ విస్తరణ అధికారి మజీబ్ రైతులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని వజ్రం నాగరాజు పొలంలో డ్రం సిడర్ పద్ధతిలో వరి విత్తనాలు వేయడం ఎలా వేయాలి అనే విషయాన్ని ప్రాక్టికల్ గా చేసి చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రం సీడర్ పద్ధతి వల్ల వరి విత్తనాలు నాటడం లావదాయకమే కాక కూలీల సంఖ్య కూడా తగ్గుతుందని , ఇక దిగుబడి వచ్చే అవకాశం ఉందని, ఎకరానికి గతంలో 25 కిలోల వరి ధాన్యాన్ని వాడేవారు అని ఈ డ్రమ్ సిడర్ వల్ల కాకి 8 నుంచి12 కిలోల వరి విత్తనాలు అవసరం ఉంటుందని ఆయన రైతులకు సూచించారు అదేవిధంగా మండల పరిధిలోని పెద్ద కార్పాముల గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి జానకి రాములు కూడా డ్రమ్ సిడర్ పద్ధతిని గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వజ్ర నాగరాజు, బోయ మహేష్, దొండ శ్రీనివాసులు, ఉలపాల రాజేశ్వర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి ,గడ్డం గోపాల్ గౌడ్ ,పరమాళ్ళ భాస్కర్ రెడ్డి, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



'ముదిగొండ అమరవీరుల స్ఫూర్తితో భూ పోరాటాలు కొనసాగిస్తాం'



పెంట్లవెల్లి : మండల కేంద్రంలో గుడిసెల దగ్గర 2007లో ముదిగొండ భూ పోరాటాలు లో మరణించిన అమర వీరులకు ఘనంగా నివాళులర్పించరు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ 2007లో ఖమ్మం జిల్లా ముదిగొండ లో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని నిరాహార దీక్ష చేస్తున్న ఈ ఏడుగురుపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు తో కర్కశంగా కాల్పులు జరిపించి ఏడుగురికి ప్రాణాలను బలిగొన్నదని అన్నారు. వారి స్ఫూర్తితో ఇప్పుడు పేద ప్రజలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని భూమి లేని వారికి భూమి పంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూమిలేని నిరుపేదలు చాలామంది ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో మూడెకరాల సాగుభూమి ఇస్తామని ఇచ్చినటువంటి హామీని నేటికి నెరవేర్చకపోగా ఇళ్ల స్థలాల కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం ఆందోళన కొనసాగుతున్నాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 70 కేంద్రాల్లోగుడిసెలు వేసుకున్నటువంటి పేద ప్రజలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డి ఈశ్వర్, మండల నాయకులు హన్మంతు, చిట్టెమ్మ లక్ష్మి, రాము, శివకృష్ణ, డి రాజు, అబ్దుల్లా, నరేష్, చిట్టెమ్మ, ఈశ్వరయ్య, ఈశ్వర్, చందు, పెంటయ్య, సరస్వతయ, రాముడు, అమ్ములమ్మతదితరులు పాల్గొన్నారు.

టీఎస్ సిపిఎస్‌సియూ సభ్యత్వ నమోదు

అచ్చంపేట రూరల్ : టీఎస్ సిపిఎస్‌సియూ ఆధ్వర్యంలో శుక్రవారం అచ్చంపేట మండలంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం , మున్సి పల్ కార్యాలయం, అగ్నిమాపక శాఖ కార్యాలయం , సబ్ ట్రెజరీ కార్యాలయం తదితర కార్యాలయాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించామని జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని దాదాపు రెండు లక్షల పైచిలుకు ఉద్యోగుల పాలిట పెను శాపంగా మారిన నూతన పెన్షన్ విధానము రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలనే ఏకైక ఉద్దేశంతోటి నిర్వహించబోయే రథయాత్ర ముగింపు సమావేశం ఆగస్టు 12 రోజున హైదరాబాద్ లో నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. కావున జిల్లాలోని ప్రతి కార్యాలయాలలోని ఉద్యోగి మరియు ఉపాధ్యాయులు కుటుంబాలతో సహా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జయపాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి మారెడి కుమార్, నాయకులు హరికృష్ణ, రమేష్, హన్మ, లోకేష్ , వీరభద్రుడు, శశిధర్ రావు , మల్లిఖార్జున్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుందజేత

కొల్లాపూర్ : కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డుకు చెందిన ఎనుముల రామకృష్ణ యాదవ్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు.విషయం తెలిసిన కొల్లాపూర్ ఒకటవ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి పసుల సుజాత సతీష్ ఈ విషయాన్ని ఎమ్మెల్యే బీరంహర్షవర్ధన్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఎనుముల రామకృష్ణ గారి ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ నేడు వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 31వేల రూపాయలు మంజూరు చేసి ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో సంబంధిత లబ్ధిదారునికి చెక్కును అందజేశారు.ఆపద సమయంలో ప్రజల ఆరోగ్యానికి భరోసాగా నిలుస్తున్న ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డికి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

జైపాల్ రెడ్డి సేవలు చిరస్మరణీయం..

వెల్దండ : కేంద్ర మాజీ మంత్రి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూదిని జైపాల్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతీలాల్ అన్నారు. శుక్రవారం వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జైపాల్ రెడ్డి వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ.. కల్వకుర్తి ప్రాంతం నుండి దేశ రాజకీయాలలో వెలుగు వెలిగిన నేత జైపాల్ రెడ్డి అని ఆయన కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని ఒప్పించి తెలంగాణ రాష్ట్రానికి ఇప్పించిన ఘనత జైపాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి , మండల పార్టీ ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి , యువజన కాంగ్రెస్ నాయకులు శేఖర్ , శ్రీనివాస్ యాదవ్ , డాక్టర్ రాజు పుల్లయ్య మహేందర్ రెడ్డి చంద్యా తదితరులు ఉన్నారు.

పార్టీ బలోపేతానికి బూత్ కమిటీల ఏర్పాటు

తెలకపల్లి : మేజర్ న్యూస్ గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆదేశంతో ముమ్మరంగా గ్రామాలలో బిఆర్ఎస్ బూత్ కమిటీల ఎన్నిక ఏర్పాటు చేసినట్లు నాగర్ కర్నూల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్నాటి యాదవ రెడ్డి అన్నారు శుక్రవారంమండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి గ్రామంలో క్లస్టర్ ఇంచార్జి మామిడాల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ బూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మామిడాల భగవాన్ రెడ్డి ఉపాధ్యక్షులు ఆవుల చిన్న అంజయ్య ,ప్రధాన కార్యదర్శి చింత కృష్ణయ్య, బిఆర్ఎస్ నాయకులు కడుకుంట్ల అచ్యుతా రెడ్డి ,వేముల వెంకటయ్య ,ఆవుల పెద్ద అంజయ్య ,మామిడాల దామోదర్ రెడ్డి, మామిడాల జగన్మోహన్ రెడ్డి, మామిడాల శ్రీనివాస్ రెడ్డి, కే కొండారెడ్డి చింత చినరాయుడు ,సి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలోకి కొనసాగుతున్న వలసలు

కొల్లాపూర్ : ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కొల్లాపూర్ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై కోడేర్ మండలం కొండ్రావుపల్లి గ్రామనికి చెందిన 30 మంది నాయకులు, మిగతా వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో 45 లక్షలతో సీసీ రోడ్లు 5 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ భవనం 3 లక్షలతో ఐమాక్స్ లైట్స్, విద్యా వ్యవస్థ బలోపేతం కోసం మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా 61 లక్షలతో పాఠశాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అందరం కలిసికట్టుగా బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేయాలని. సిఎం.కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో భవిష్యత్తులో కొల్లాపూర్ నియోజకవర్గంను అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకుపోదమని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

బీజేపీ ఎంపీ సోయం బాపూరావు దిష్టిబొమ్మ దహనం



కొల్లాపూర్ : తెలంగాణలో కూడా మణిపూర్ లాంటి కుట్రలకు తెరలేపిన బిజెపి ఎంపీ సోయం బాపూరావు. కొల్లాపూర్ లో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ప్లే కార్డులతో షోయం బాబురావు దిష్టిబొమ్మ ప్రదర్శిస్తూ ఎన్టీఆర్ చౌరస్తాలో దహనం చేశారు ఈ సందర్భంగా కొల్లాపూర్ ఎన్టీఆర్ చౌరస్తాలో సభలో మాట్లాడుతూ లిబంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు హనుమంతు నాయక్ తెలంగాణ గిరిజన సంఘ జిల్లా అధ్యక్షులు అశోక్ గిరిజన సంఘం నాయకులు కేతావత్ శంకర్ నాయక్ వి గోపాల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో లంబాడీలను గిరిజన జాబితా నుండి తొలగించాలని, మణిపూర్ మారణహోమం లాగానే ఆందోళన చేస్తామని బీజేపీ ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు సోయం బాబురావు ప్రకటించడాన్ని గిరిజన సంఘం నాయకుడు తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షులు మాజీ ఎంపిటిసి బాలు నాయక్ ,భాస్కర్ నాయక్ ,గిరిజన ఉద్యోగుల సంఘం కే శంకర్ నాయక్ ,రమేష్ నాయక్ ,చంద్రశేఖర్ వివిధ గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

భూములు కోల్పోతున్న రైతులను కడుపులో పెట్టి కాపాడుకుంటా

- గిరాయి కుంట కాలువను ప్రారంభం
- ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

భూములు కోల్పోతున్న రైతులను కడుపులో పెట్టి కాపాడుకుంటానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. శుక్రవారం అచ్చంపేట మండల పరిధిలోని పులిజాల గ్రామంలో కెఎల్ఐ కాలువ ద్వారా భూములు కోల్పోతున్న రైతులతో వారి పొలాల్లో సమావేశం నిర్వహించిన అనంతరం గిరాయికుంట కాలువను పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ పులిజాల గ్రామంలో 2 కిలోమీటర్ల మేర కాలువ తీసి గిరాయి కుంటను నింపితే దాదాపు 600 ఎకరాలకు సాగునీరు అందించేందుకు వీలుంటుందని, రైతులు స్వచ్ఛందంగా ముందుకు రావడం చాలా అభినందనీయమని అన్నారు. రైతులకు సాగునీరు అందించి వారిని రారాజులుగా చేయడంతో పాటు వారికి వెన్నుముకగా సీఎం కేసీఆర్ ఉంటున్నారని పేర్కొన్నారు. అనంతరం భూములు కోల్పోతున్న రైతులు మాట్లాడుతూ మాకు నీళ్లు ముఖ్యమని - భూములు పోయిన పర్వాలేదని" మా వల్ల ఇతర రైతులకు మేలు జరుగుతుందంటే మేము భూములు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని రైతులు ముందుకు వచ్చి ఎమ్మెల్యే గారికి హామీ ఇవ్వగా వారిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అభినందించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రైతులను కేంద్రంగా చేసుకొని పాలన సాగిస్తుండడంతో తెలంగాణ రైతులు దేశానికి అన్న పెట్టే స్థాయికి ఎదిగారని కొనియాడారు. రైతులను రాజు చేయడమే సీఎం కేసీఆర్ గారి ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పర్వతాలు ముదిరాజ్, సింగిల్ విండో ఛైర్మెన్ రాజిరెడ్డి, నాయకులు రాజేశ్వర్ రెడ్డి, లోక్యనాయక్, రమేష్ రావు, రామాచారి, నారాయణరెడ్డి, సింగిల్ విండో డైరెక్ట్ మల్లేష్, రౌడంపల్లి రవి, గంగయ్య, రవీందర్ రెడ్డి, మురళి, మధుసూధన్, రైతులు పాల్గొన్నారు.

సుంకిరెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ కు పూర్వ వైభవం

- కాంగ్రెస్ శ్రేణుల్లో చిగురిస్తున్న ఆశలు
- పార్టీలోకి రానున్న జూపల్లి భాస్కరరావు
- ప్రజా ఆదరణలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



కల్వకుర్తి టౌన్ : ప్రముఖ ఎన్ఆర్ఐ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ తన పూర్వ వైభవాన్ని సంతరించుకోబోతుంది. కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు ఆయన కాంగ్రెస్ పార్టీలోకి రావడం పట్ల హర్షధ్వానాలు వ్యక్తం అవుతున్నాయి. సామాన్య ప్రజలు కార్యకర్తలే కాదు వెల్దండ సింగిల్విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు సైతం సుంకిరెడ్డి బాటలో నడుస్తున్నారు. సుంకి రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన తర్వాత ప్రజలకే కాదు కార్యకర్తలకు నాయకులకు సైతం భరోసా కలుగుతుంది. మొన్నటి వరకు కల్వకుర్తిలో కాంగ్రెస్ నాయకుడే లేడంటూ జరిగిన ప్రచారానికి సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి రాకతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆశలు చిగురుతున్నాయి. మరి కొద్ది రోజుల్లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కీలకమైన వ్యక్తులు సైతం కాంగ్రెస్ కండువా కప్పుకోవడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. మొన్నటి వరకు కాంగ్రెస్ పార్టీపై ప్రేమాభిమానాలు ఉన్నప్పటికీ ఆ పార్టీలో దక్షుడు లేకపోవడం చేత అంటి ముట్టనట్లుగా ఉన్నారు. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా తారుమారు అయ్యాయి. ముఖ్యంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గం లో విజయం సాధించడం ఖాయం అనే చర్చ జరుగుతుంది. ఢిల్లీలో రాహుల్ గాంధీ స్వయంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కల్వకుర్తికి వచ్చిన రాఘవేందర్ రెడ్డి కి ప్రజలు పలికిన స్వాగతం చూస్తే ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత తీసే ర్యాలీ మాదిరిగా కనిపించింది. కాంగ్రెస్ జెండాలు చేత పూని యువకులు మహిళలు వృద్ధులు సైతం అఖండ స్వాగతం పలికారు. ఆయన పట్ల ప్రజల హావభావాలు చూస్తుంటే ఆయన పట్ల ప్రజలకు ఉన్న మక్కువ ఎంతో తెలుస్తుంది. రాఘవేందర్ రెడ్డి అమెరికా నుండి వచ్చిన తర్వాత ఏడాదికాలంగా ఐక్యత ఫౌండేషన్ ద్వారా అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించారు. విద్య వైద్యం వంటి రంగాలకు కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. గ్రామాలలో సిసి రోడ్లు పాఠశాలల్లో తాగునీరు విద్యుత్తు వంటి మౌలిక వసతుల ఏర్పాటు పేద విద్యార్థులకు ఫీజుల చెల్లింపు అతి పేద కుటుంబాలు ఎస్సీ ఎస్టీ బీసీలకు పక్కా ఇండ్ల నిర్మాణం తదితర ఎన్నో కార్యక్రమాలు చేయడం ద్వారా ప్రజలు ఆయనకు దగ్గరయ్యారు. ఎమ్మెల్యేగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ని చూడాలని నియోజకవర్గ ప్రజలు కలదు అంటున్నారు. ఇతను కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన తర్వాత ప్రజలకు భరోసా ఏర్పడింది అనేకమంది కాంగ్రెస్ బాట పట్టారు. మునుముందు ముఖ్య నాయకులు సైతం పార్టీలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. అధిష్టానం సైతం గెలుపు గుర్రమైన సింగిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి అవకాశం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

'జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి'



కొల్లాపూర్ : గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి వీడి పరిష్కారం చేయాలని సీఐ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం ముందు చేస్తున్న సమ్మె 23వ రోజు చేరుకున్న సందర్భంగా సమ్మె శిబిరాన్ని సందర్శించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శివవర్మమల్లేష్ జిల్లా కోశాధికారి కొంపల్లి అశోక్ గ్రామపంచాయతీ వర్కరజిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు కురుమయ్య, రమేష్, బాలస్వామి, పరమేష్, సత్యం, చంద్రమ్మ, నరసింహ, మహబూబ్.తదితరులు పాల్గొన్నారు.

బల్మూరు : బల్మూర్ మండల కేంద్రంలో 23వ రోజు నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామ పంచాయితీ కార్మికుల సమ్మెకు మద్దతుగా సీపీఐ(ఎం) మండల నాయకులు శంకర్ నాయక్ లాల్ మమ్మద్ మహేందర్ బాబర్ ఆంజనేయులు రజియా బేగం నిరోధిక సమ్మెలో కూర్చొన్నారు.

వెల్దండ : వెల్దండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గ్రామపంచాయతీ కార్మికులు చేపడుతున్న దీక్షలు శుక్రవారం తో 23వ రోజుకు చేరాయి. ఈ కార్యక్రమంలో కార్మికుల సంఘం అధ్యక్షులు మురళీధర్ , ఉపాధ్యక్షులు విమల్ నాయక్ , కార్మికులు లక్ష్మీనారాయణ , మహిపాల్, పరమేష్,బాలయ్య, వెంకటయ్య, నీలమ్మ యాదమ్మ అనుష, అరుణ, పెద్దమ్మ ఉన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ వర్కర్లు23రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం తక్షణమే స్పందించకపోవడం దుర్మార్గమని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లాఉపాధ్యక్షులు డి ఈశ్వర్, గ్రామపంచాయతీ వర్కర్ల యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, చిట్టెమ్మ, లక్ష్మి, పెంటమ్మ, సాలమ్మ, ఈశ్వర్, చందు, చిన్నమ్మ, అమ్ములమ్మ, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి :మండల కేంద్రంలో తమ సమస్యలు పరిష్కరించాలంటూ గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 23వ రోజుకుచేరుకుంది. గ్రామపంచాయతీ కార్మికులు తెలంగాణ సాయుధ పోరాట వీరనారి ఐలమ్మ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఇంద్రకంటి బాలస్వామి, కార్యదర్శి చంద్రయ్య, ఉపాధ్యక్షులు సిద్దయ్య, సాతాపూర్ లక్ష్మయ్య, రాంబాబు గౌడ్ , రాముడు, రవి ,రాఘవేందర్, వెంకటయ్య ,మల్లేష్, ఉదయ్ కుమార్, గణేష్, ఎల్లమ్మ ,చేన్నమ్మ ,గౌరమ్మ, దేవమ్మ, చంద్రకళ, జ్యోతి, పాల్గొన్నారు.

కందనూలు: బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఆధ్వర్యంలో ఎంపిడిఓ ఆఫీస్ నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు గ్రామ పంచాయతీ కార్మికులకు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శి బోనాసి రాంచందర్ గ్రామ పంచాయతీ కార్మికులతో పాటు, బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ మోహన్ రెడ్డి, అధ్యక్షులు మహేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, నాయకులు ఆనంద్, నాగేష్ నల్లవెల్లి డిప్యూటీ సర్పంచ్, ఆర్.శివశంకర్, పి.రాంచందర్, సురేందర్, బాలనాగులు, శ్రీను , మల్లేష్, అంజీ, రాజేష్, శంకర్ , నాగార్జున అనుబంధ సంఘాల అధ్యక్షులు డి.రాముడు, గుడిపల్లి శ్రీకాంత్, రామకృష్ణ, బి.రాజులు పాల్గొన్నారు.

స్కూల్ స్వీపర్ల సమ్మెకు బీటిఏ సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-కందనూలు

జిల్లా పరిషత్ మండల పరిషత్ స్కూల్లో పనిచేస్తున్న స్వీపర్ల నిరాహార దీక్ష శుక్రవారం నాటికి 33వ రోజు పూర్తి చేసుకున్నారు. ఈ సమ్మెకు బహుజన టీచర్స్ అసోసియేషన్ పూర్తి మద్దతు ఉంటుందని(బి టి ఎ) జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల సుబ్బయ్య అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో స్కూల్స్ స్వీపర్ల తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరాహార దీక్ష చేస్తున్నారు.ఈ సందర్భంగా బిటిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల సుబ్బయ్య మాట్లాడుతూ ప్రభుత్వ సంబంధం లేకుండా నెలకు 1623 రూపాయల వేతనం చెల్లించుటకు ప్రభుత్వం సిగ్గుపడటం లేదన్నారు. జీ కార్యక్రమంలో స్వీపర్ల జిల్లా అధ్యక్షుడు యాదయ్య గౌడ్, వెంకటయ్య గౌడ్,నరసింహ, సర్దార్,అర్జున్, రాములమ్మ,అలివేలమ్మ, పద్మ, ఎల్లమ్మ, రామస్వామి,శ్రీశైలం, బాలస్వామి ,అంజమ్మ పాల్గొన్నారు.

'మేరీ మట్టి మేరా దేశ్' ప్రచారం ఘనంగా నిర్వహించాలి

- కేంద్ర హెూం శాఖ కార్యదర్శి విజయ్ తివారీ



కందనూలు : స్వాతంత్ర్య అమృత్ మహెూత్సవం ముగింపు కార్యక్రమాల్లో భాగంగా ఆగస్టు 9 నుంచి 30 వరకు భారత దేశ వ్యాప్తంగా 'మేరీ మట్టి మేరా దేశ్' ప్రచారం ఘనంగా నిర్వహించాలని కేంద్ర హెూం శాఖ కార్యదర్శి విజయ్ తివారీ సూచించారు. శుక్రవారం న్యూ ఢిల్లీ హెూమ్ శాఖ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, కలెక్టర్లు, డిఆర్‌డిఒలు, డిపిఒలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మేరా మట్టి మేరా దేష్ కార్యక్రమ నిర్వహణ పై పలు సూచనలు చేశారు. స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో మహానుభావులు దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలు త్యాగం చేశారని, అదేవిధంగా స్వాతంత్ర్యానంతరం దేశ రక్షణ కోసం ఎందరో జవాన్లు అమరవీరులు అయ్యారు. అమరవీరులు, స్వాతంత్ర్య సమరయోధుల స్మారకార్థం దేశంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో, అన్ని మున్సిపాలిటీల్లో ఆగష్టు 9 నుండి 30 వరకు మేరీ మట్టి మేరా దేశ్ ప్రచారం నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా నుండి అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, పాల్గొన్నారు.

బోరు పైపు నుంచి నీరు... రైతులో ఆనందం..

పెద్దకొత్తపల్లి : మండల పరది లోని చంద్ర బండ తాండ గ్రామంలో కురిసిన వర్షాలకు, అలాగే కేఎల్ఐ కాల్వ ద్వారా నీరు పారడం వల్ల గ్రౌండ్ లెవెల్ లో నీటి శాతం పెరిగింది.చంద్ర బండ తండాలో ఓ బోర్ మోటార్ నుంచి నీరు ఉబికి రావడంతో గ్రామస్తులు ఆశ్చర్యానికి గురి అయ్యారు. బోరు పక్క ఇంటిలో ఉన్న యువకుడు ఆనందంతో నీటితో ఆడ కొంటూ ఆనందాన్ని వ్యక్తం చేశాడు. భూగర్భ జలాల పెరుగుదల చూసి గ్రామంలోని రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

సీఐ సోమ నరసయ్య కు సన్మానం

వెల్దండ : వెల్దండ సర్కిల్ కి ఇటీవల సి ఐ గా బాధ్యతలు చేపట్టిన సోమ నర్సయ్య ను వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో శాలువా, పూల మాలతో సన్మానిచ్చారు . ఈ కార్యక్రమంలో వెల్దండ ఎస్ ఐ శ్రీనివాస్ , టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి, బండోనిపల్లి సర్పంచ్ అంజయ్య,సీనియర్ నాయకులు జంగిలి ప్రసాద్, భీమరాజు, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు చందు మాస్టర్,కళాకారుడు వెంకట్, లింగం, బర్కం గణేష్, రవికుమార్, చంద్రయ్య శ్రీనివాసులు, వెంకటయ్య, వంశీ పాల్గొన్నారు.

మైనార్టీ రుణల కోసం ఇంటర్వ్యూలు..

వెల్దండ : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మైనార్టీ రుణాల కోసం శుక్రవారం ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దండ మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ , పెద్దాపూర్ కెనరా బ్యాంక్ , కల్వకుర్తి ఎస్బిఐ బ్యాంకుల ఆధ్వర్యంలో 2 లక్షల యూనిట్ , రెండు లక్ష యూనిట్ల గాను మైనార్టీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న 70 మంది లబ్ధిదారులకు 52 మంది ఇంటర్వ్యూలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు , బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు..

వెల్దండ : ఉప్పునుంతల మండలం ఉప్పరి పల్లి గ్రామానికి చెందిన కొమ్ము శ్రీను - శైలజ భార్య భర్తలు ఇద్దరు ద్విచక్ర వాహనంపై హైదరాబాద్ నుండి గురువారం వెళ్తుండగా వెల్దండ మండల పరిధిలోని రఘాయి పల్లి గేటు సమీపంలో కల్వకుర్తి వైపు నుంచి ఎదురుగా వస్తున్న బులారియే వాహనం ఢీ కొట్టిన సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ఈ ప్రమాదంలో శ్రీను కు తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. శీను భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్టు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు వరం

కొల్లాపూర్ : సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు వరం ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి శుక్రవారం కొల్లాపూర్ మండలం మున్సిపాలిటి పరిధికి చెందిన 14 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ పథకం కింద మంజూరు అయిన 5,43,500 రూపాయల విలువైన చెక్కులను శుక్రవారం ఎమెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. సీఎం సహాయనిధి కింద అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం.

కందనూలు : ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల 2024 కోసం ఆగస్టు 31వ తేదీలోగా ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి టి వెంకటలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల కార్మికులకు అవార్డులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు ఐదు నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లల అర్హులు అని తెలిపారు నూతన ,విభిన్న, సృజనాత్మకత, ఆవిష్కరణలు, సామాజిక సేవ, పాండిత్యం, కవితలు, కథలు, క్రీడలు, కలలు, సాంస్కృతిక కళలు వంటి వాటితో ప్రావీణ్యం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అభ్యర్థులు నేరుగా కాకుండా ఆన్లైన్లో https://awards.in అనే వెబ్సైట్ ద్వారా ఆగస్టు 31వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని తెలియజేశారు.

ఫర్టిలైజర్స్ దుకాణాల ఆకస్మిక తనఖీలు

కొల్లాపూర్ : జిల్లా అంతర్గత తనికీలలో భాగంగా వ్యవసాయ సంచాలకులు చంద్ర శేఖర్, లు మహేష్ కుమార్, స్థానిక నాగరాజు కొల్లాపూర్ మండలం లోని ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సిదేనని లేకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకొని లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. అమ్మే ప్రతి ఎరువులకు సంబంధించి ఓ ఫారాలని లైసెన్స్ నందు చేర్చుకోవాలని తెలిపారు. మన గ్రోమోర్ సెంటర్, శ్రీశబరి ఫర్టిలైజర్స్,శ్రీ రాఘవేంద్ర ఫర్టిలైజర్స్ , ఆగ్రో రైతు సేవా కేంద్రం నందు తఖీకీలు చేశారు.

నిరుపేదలకు కొండంత అండ సిఎంఆర్ఎఫ్ పథకం.

నవతెలంగాణ- పెంట్లవెల్లి

మండలం పరిధిలోని జటప్రోల్ గ్రామానికి చెందిన . భాస్కర్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం తమ పరిస్థితిని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కి వివరించగా వారు స్పందించి ప్రత్యేక చొరవ తీసుకుని సీఎం ఆర్ ఎఫ్ పథకం కింద 2,50000/-రూపాయలు ఎల్వోసిని మంజూరు చేయించి శుక్రవారం వారం రోజు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు,ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ



నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం డాక్టర్ మంద జంగి రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు మంద శ్రీనివాస్ రెడ్డి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లతో కలిసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో సమన్యాయం ఏది ?

- నీళ్లు ,నిధులు, నియామకాల జాడేది
- అవినీతి రాష్ట్రంలో ఆత్మగౌరవం తాకట్టు
- నాగర్‌కర్నూల్ డీసీసీ అధ్యక్షులు చిక్కుడు వంశీకృష్ణ

దశాబ్దకాలాల పాటు ప్రత్యేక రాష్ట్రం కోసం అలుపెరగని పోరాటాలు చేశాం. ఆత్మగౌరవంతో పాటు నీళ్లు, నిధులు, నియామకాలలో సమన్యాయం కావాలి. వందలాది మంది చనిపోవడాన్ని చూసి చలించిపోయిన సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర కల సాకారం చేసింది. ఉద్యమాల ద్వారా సాధించుకున్న స్వరాష్ట్రంలో ఆత్మగౌరవం కరువయ్యింది. తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేసిన వారిని అందలం ఎక్కించారు. అవినీతి అక్రమాల రాష్ట్రంలో ఆత్మగౌరవం తాకట్టుపెట్టబడిందని నాగర్‌కర్నూల్ డీసీసీ అధ్యక్షులు చిక్కుడు వంశీకృష్ణ అన్నారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



నవ: తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పాలనపై మీ అభిప్రాయం ఏమిటి :

వంశీ : మనం భౌతిక తెలంగాణను మాత్రమే సాధించాం. ఇంకా రాష్ట్ర ఫలితాలు ప్రతిఒకరికి అందాల్సి ఉంది. తెలంగాణ ఉద్యమ ద్రోహులు నేడు భోగాలు అనుభవిస్తున్నారు. స్వరాష్ట్రానికి వ్యతిరేకంగా మాట్లాడిన వారు నేడు రాజ్యాంగ బద్ధమైన పదువులు అను భవిస్తున్నారు. రాష్ట్రం వచ్చి పాలకులు మారినా... పరిస్థి తులు మారడం లేదు. ఉత్తర తెలంగాన మీద ఉన్న చిత్తశుద్ధి దక్షిణ తెలంగాణ మీద లేదు. ముఖ్యంగా కాళేశ్వరం పూర్తి చేసినా... ఒక ఎకరాకైనా నీరు రాలేదు.

నవ : పాలమూరు రంగారెడ్డితో పాటు ఇతర ప్రాజెక్టులను నిర్మిస్తున్నారు కదా...

వంశీ : వాస్తవమే నిర్మిస్తున్నారు. మొదటి నాలుగు ప్రాజెక్టులయిన కల్వకుర్తి,నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే పూర్తిచేసిన విషయం మరిచిపోరాదు. ఇక పాలమూరు రంగారెడ్డిని సైతం కాంగ్రెస్ డిజైన్ చేసింది. అయినా ప్రత్యేక రాష్ట్రంలో హడావుడి చేసిన పాలమూరు రంగారెడ్డి నేటికి ఎందుకు పూర్తి కావడం లేదు. రోజుకు 2టీఎంసీల నుండి 1 టీఎంసీకి తగ్గించారు. ఉమామహేశ్వర లిఫ్టు పేరుతో లిఫ్టు ఏమయింది. ఏపీ సిఎం జగన్ ఫిర్యాదుతో పాలమూరు రంగారెడ్డ ప్రాజెక్టు ఆగిపోయింది. మనకు 60 రోజులలో 60 టీఎంసీలే ఎత్తిపోస్తే... ఇక 12 లక్షల ఎకరాలు ఎలా సాగువుతోంది. అయినా సాంకేతిక సమస్యలు పూర్తి చేయకుండా హడావుడిగా పనులు మొదలు పెడితే వచ్చే సమస్యలు ఇలాగే ఉంటాయి. ఈ మధ్య కాలంలో క్యాబినెట్ చర్చించి ప్రాజెక్టును ఆమోదరించారు. అయినా... పనులు ముందుకు సాగడం లేదు. నియోజక వర్గానికి లక్ష ఎకరాల మాట నీటి మూటలుగానే మిగిలి ఉన్నాయి.

నవ : ఉద్యోగాలు, విద్య విషయంలో ప్రభుత్వం ఏలా ఉంది ?

వంశీ : రాష్ట్రం ఏర్పడగానే కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామన్నారు. ప్రతి ఏటా లక్ష ఉద్యోగాలు ఏమయ్యాయి. ఏటా డిఎస్‌సి వేస్తామని 9 ఏళ్ల కాలంలో ఒక డిఎస్‌సి మాత్రమే వేశారు. నోటిఫికేషన్‌లు ఇచ్చి కేసుల ద్వారా నిలిపేలా చేస్తున్నారు. ఒక పోలీసు ఉద్యోగాలను మాత్రం బర్తీ చేస్తున్నారు. వారి అరాచక పాలనకు అడ్డు రాకూడదనే రక్షణ వ్యవస్థ బలోపేతం చేస్తున్నారు. సమస్యలు లేని తెలంగాణలో రాష్ట్రంలో ధర్నా చౌక్‌లు ఎత్తేస్తామని చెప్పి ఇప్పుడు పాలకులే కొన్ని విషయాలలో ధర్న చేసే పరిస్థితులు నెలకొన్నాయి. ఐదు లక్షల కోట్లు అప్పులు చేసి ఎవరిని ఉద్ధరించారు.మెడికల్ కళాశాలలు తప్ప ఇప్పటి వరకు జిల్లాకు ఒరిగిందేమి లేదు. ముఖ్యంగా జిల్లా కలెక్టర్, ఎప్పీ కార్యాలయాలు తప్ప ఏ ఒక్కరి గూడు లేదు.

నవ : సాగు భాగా పెరిగిందని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెబుతున్నారు కదా ?

వంశీ : ఏడ పెరిగింది. ముఖ్యంగా ఎత్తిపోతల ద్వారా వచ్చిన నీటి నిల్వకు రిజర్వాయర్లు , చెక్‌డ్యాంలు లేవు. నీరు అంతా తిరిగి సముద్రంలో కలుస్తోంది. ఇక సంక్షేమ పథకాలు ఏమి అమలు కావడం లేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మొదటి వాగ్దానం దళితులకు మూడు ఎకరాల సాగు భూమి ఇస్తామన్నారు. ఇంత వరకు పూర్తి స్థాయిలో అమలు కాలేదు. ఇక బీసీబందు ఇలా అనేక పతకాలు అమలు మాట ఎలా ఉన్నా... లబ్ధిదారులకు మాత్రం చేరడం లేదనే విమర్శలు ఉన్నాయి.

నవతెలంగాణ
నారాయణపేట
గద్వాల
4
శనివారం 29 జూలై 2023

సీఎంఆర్ బియ్యాన్ని గడువులోపు పంపిణీ చేయాలి : కలెక్టర్



నారాయణపేటటౌన్ : సీఎంఆర్ బియ్యాన్ని గడువులోపు పంపిణీ చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శుక్రవారం ఖరీఫ్ 2022-23 ర్. డేలివరీలపై సంబందించిన ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హల్లో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. గత ఖరీఫ్ 2022-23 సీఎంఆర్. డేలివరీలు వేగవంతం చేయాలని, గడువులోగా ప్రభుత్వానికి బియ్యం పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకుముందు అదనపు కలెక్టర్, అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్, హాతీరాం లతో మిల్లులవారీగా ఖరీఫ్ 2022-23 సీఎంఆర్ డెలివరీల స్థితిగ తులపై చర్చించారు. ఇంకా డెలివరీ మొదలుపెట్టని రైస్ మిల్లులు వెంటనే పంపిణీ మొదలు పెట్టేలా, అలాగే మొదలు పెట్టిన రైస్ మిల్లర్లు బియ్యం పంపిణీ వేగవంతం చేసేలాగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైస్ మిల్లర్లకు రోజు వారి లక్ష్యాన్ని ఏర్పరచాలని, ఆ లక్ష్యం మేరకు రైస్ మిల్లర్లు మిల్లింగ్ చేసేలా ప్రతిరోజూ రైస్ మిల్లులను పతంతంతంతంతర్యవేక్షించాలని ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై మేనేజర్ హాతిరం, మూడు ప్రాంతాల ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కాళప్ప, రైస్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

కనీస సౌకర్యాలు కరువు

- అభివృద్ధికి నోచుకోని మరికల్ బస్టాండ్
- సదుపాయాల కల్పనలో ఆర్టీసీ నిర్లక్ష్యం
- ఆదాయం పైనే ఆసక్తి..
- ప్రకటనలకే పరిమితమైన పనులు
- ఇబ్బందుల్లో ప్రయాణికులు

మరికల్ : మరికల్ ఆర్టీసీ బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. వసతుల కల్పనలో ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం విమర్శలకు తావి స్తోంది. చుట్టు ప్రక్కల ఉన్న దాదాపు మూడు నాలుగు మం డలాలకు, ఇరవై గ్రామాలకు ప్రధానకూడలీగా, రాష్ట్ర రాజ ధాని హైదరాబాద్‌కు చేరుకునే జాతీయ రహదారి ఉండ డంతో నిత్యం వందలాది మంది ప్రయాణికులు ఇక్కడి నుంచి రాక పోకలు కొనసాగిస్తుంటారు. మరికల్ బస్టాండ్ మీదుగా హైదరాబాద్, మహబూబ్ నగర్, నారాయణపేట, ఆత్మకూర్, రాయిచూర్, మంత్రాలయం, గోవా, హుబ్లీ, లిం గ్సూర్, బెల్గాం, యాద్గీర్ ప్రధాన పట్టణాలకు వెళ్లాలంటే మరికల్ మీదుగానే రాకపోకలు కొనసాగిస్తుంటారు. కానీ ఇంత రద్దీగా ఉండే బస్టాండు మాత్రం అభివృద్ధికి నోచు కోవడం లేదు. బస్టాండ్‌లో సరైన సదుపాయాలు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే ఆర్టీసి బస్టాండ్ అభివృద్ధి విషయంలో అధికారులు, ప్రజాప్రతినిదులు చొరవ చూపకపోవడం గమ నార్హం. బస్టాండ్ అంతర్భాగం గుంతలమయంగా మారింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గుం టలలో నీరు నిలిచి, కుంటలను తలపిస్తున్నాయి. బస్టాండు అభివృద్ధి రోజురోజుకు దిగజారుతోంది. ఆర్టీసీ అధికారులకు మాత్రం ఆదాయంపై ఉన్న ఆసక్తి.. సౌకర్యాల కల్పనపైన లేదని స్థానికులు, ప్రయాణికులు పేర్కొంటు న్నారు.

కోటి పైనే నిధుల మంజూరు..

బస్టాండు అభివృద్ధి పనులకు గాను కోటి పైనే నిధులు మంజూరైనట్లు గత ఆరు నెలల క్రితం మరికల్ బస్టాండ్ ఆవరణలో స్థానిక శాసనసభ్యులు రాజేందర్ రెడ్డి ప్రకటిం చారు. మార్చి 2023 వరకు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఆర్టీసీ అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు అభివృద్ధి పనులు ప్రారంభానికి నోచుకోలేదనే ఆరోపణలు లేకపోలేదు. నిధులున్న అభివృద్ధి శూన్యం అన్న చందంగా నియోజకవర్గంలో పాలన సాగు తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియో జక వర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరగడంతో పాటు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అధికార



పార్టీ నాయ కులు గొప్పలు చెబుతున్నా ఆరు నెలల క్రితం మంజూరైన పనులను ప్రారంభించి అభివృద్ధికి నోచుకోక పోవడంపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రయాణికులు, స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బస్టాండ్‌లో పూర్తిస్థాయిలో ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రయాణికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

దేశానికే ఆదర్శం 'దళిత బంధు' : మంత్రి



జోగులాంబగద్వాల : దేశానికే ఆదర్శం 'దళిత బంధు' అని మంత్రి సింగిరెడ్డి నిరం జన్ రెడ్డి అన్నారు. శుక్రవారం గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండలంలోని ఇర్కిచేడు గ్రామానికి చెందిన గంగమ్మ , తిప్పయ్యకి దళిత బంధు లబ్దిదా రులకు ఎంపికైన రూ. 10 లక్షల వ్యయంతో చేపట్టిన అక్షయ కోళ్ల ఫారం యూనిట్‌ని రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరం జన్ రెడ్డి, గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ అబ్రహం చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభు త్వాలు చేయలేని విధంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ దళితుల కోసం దళిత బంధు ప్రవేశపెట్టారన్నారు. దళితులు ఆర్థికంగా ఎదగాలని దళితబంధు పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. దళిత బంధుతో దళితులు అభి వృద్ధి చెందాలని ఆర్థికంగా ఎదగాలని అన్నది ప్రభుత్వ లక్ష్యం అని అ న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తి మ్మప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ్, ఎంపీపీలు మనోరమ్మ , విజయ్, జెడ్పీటీసీలు రాజశేఖర్, పద్మ వెంకటేశ్వర్ండ్డి, వైస్ఎంపీపీ రామకృష్ణ నాయుడు, పీఏసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, మండల అధ్యక్షుడు ఉరుకుందు, రైతు బంధు సమితి అధ్యక్షుడు హనుమంతు, మండలం సర్పంచులు సంఘం అధ్య క్షుడు ఆంజనేయులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ, సింగిల్ విండో డైరెక్టర్స్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ రంగంలో తెలంగాణ ఆదర్శం



- వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి

అయిజ : విద్యుత్ రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం అని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు.శుక్రవారం అయిజ మండలంలోని ఉప్పల గ్రామ పరిధిలో శుక్రవారం రూ. ఒక కోటి 45 లక్ష వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంత్రి నిరంజన్ రెడ్డి అలంపూర్ ఎమ్మెల్యే వీఎం అబ్రహం తో కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఈ సబ్ స్టేషన్ ప్రారంభంతో ఈ ప్రాంత ప్రజలకు వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్ ను 24 గంటలు సరఫరా ఉంటుందని రైతులు పంటలు బాగా పండించుకోవచ్చని అన్నారు. గత పాలకులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విద్యుత్ సంక్షోభం వచ్చి తెలంగాణ అంధకారంలో ఉండిపోవాల్సి వస్తుందన్న సమైక్య పాలకుల మాటలను సీఎం కేసీఆర్ పటాపంచలు చేసి దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తూ విద్యుత్ రంగంలో రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపారన్నారు. రూ.1.45 కోట్ల నిధులతో నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్ ద్వారా ఈ గ్రామ ఏరియాలో విద్యుత్ సరఫరా వ్యవస్థ మెరుగుపడి రైతులకు గృహ, వాణిజ్య, వ్యవసాయ మొదలైన కనెక్షన్లకు నాణ్యమైన విద్యుత్‌ను అందించనున్నారన్నారు. గ్రామ ప్రాంతంలో విద్యుత్ అంతరాయ పవర్ బ్రేక్ డౌన్ మొదలైన సమస్యలకు పూర్తిగా చెక్ పెడతాని పేర్కొన్నారు. అంతకు ముందు మంత్రి ,ఎమ్మెల్యేకి ప్రజా ప్రతినిధులు, అధికారులు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు , బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, అధికారులు విద్యుత్ శాఖ ఏఈ, ఆర్డీఓ చంద్రకళ, తహసీల్దార్ లక్ష్మి , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

- జిల్లా గిరిజన సంఘం డిమాండ్



నారాయణపేటటౌన్ : తెలంగాణలో లంబాడీలను గిరిజన జాబితా నుంచి తొలగించాలని లేదంటే మణిపూర్ తరహాలో పోరాటం చేస్తామని తీవ్ర వ్యాఖ్యాలు చేసిన అదిలాబాద్ బీజేపీ ఎంపీ సోయం బాపురావు సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఆయనపై కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా గిరిజన సంఘం నాయకులు కిషన్ నాయక్ అడ్వొకేట్ డిమాండ్ చేశారు. శుక్రవారం నారాయణపేట జిల్లా సేవాలాల్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణను మరో మణిపూర్‌గా మార్చాలని చూస్తున్న భారతీయ జనత పార్టీపై మండిపడ్డారు. ఇన్నీ రోజులుగా కలిసి మెలిసి జీవిస్తున్న గిరిజన ప్రజల మధ్యలో చిచ్చుపెట్టి మరొకసారి రాజకీయంగా ప్రయోజనాలు పొందాలనీ సోయం బాబురావు కేంద్రమంత్రికి బంజారా లంబాడి బిడ్డలను గిరిజనుల జాబితా నుంచి తొలగించాలని లేఖ రాయడం సరికాదని, నీ వెనుక ఉన్న భారతీయ జనతా పార్టీ కి బంజారా పవర్ ఏంటో చూపిస్తామని అన్నారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దీనిపైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే తెలంగాణలో లక్ష మంది గిరిజనులతో బీజేపీ కార్యాలయాన్ని ముట్టడి స్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గిరిజన సేవా సమితి జిల్లా అధ్య క్షులు గోపాల్ రాథోడ్, నారాయణపేట జిల్లా ఎస్సీ /ఎస్టీ విజిలెన్స్ మాని టరింగ్ కమిటీ సభ్యులు కిష్ట్యా నాయక్, జిల్లా నాయకులు జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

28వ రోజుకు చేరిన నిరవధిక రిలే ధర్నా



మరికల్ : మండలంలోని చిత్తనూరులో నిర్మిస్తున్న ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని కుల నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో కంపెనీ ఎదురుగా ఎగ్లా స్పూర్ గేటు వద్ద కొనసా గుతున్న నిరవధిక రిలే ధర్నా శుక్రవారం నాటికి 28వ రోజు చేరింది. ఉదయం10 గంటలకు కుల నిర్మూలనా పోరాట సమితి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న పాల్గొని ధర్నాను ప్రారంభించి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెస్తున్న విధానాలు పేద ప్రజల ప్రయోజనం కంటే కార్పొరేట్ల ప్రయోజనాలను, ధన వంతుల ప్రయోజనాలను కాపాడేవిగా ఉన్నాయని ఆరోపించారు. చిత్తనూరులో నిర్మిస్తున్న ఇథనాల్ కంపెనీతో చుట్టూ దాదాపు 54 గ్రామాల ప్రజలు భవిష్యత్‌లో తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. బాధిత గ్రామాల ప్రజలు సంవత్సర కాలం నుంచి కంపెనీని రద్దు చేయాలని ఆందోళనలను, పోరాటం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు.కంపెనీ పూర్తిస్థాయిలో ప్రారంభమైతే ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు రోగాల బారిన పడాల్సిన పరిస్థితులు వస్తాయని పేర్కొన్నారు. అనంతరం ఉపతాహసీల్దార్ శ్రీనివా సులుకు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న , కార్యవర్గ సభ్యులు విజయ్ కుమార్, రామ్ చంద్రయ్య, నరేందర్, రఫిక్, నవీన్ పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ

క్రిష్ణ : మండలంలోని తంగడిగి, కుసుమూర్తి గ్రామంలో సామాజిక తనిఖీలో భాగంగా డీఆర్పి బృందం ఉపాధి హామీ పథకం పై గ్రామసభ నిర్వహించడం జరిగింది. శుక్రవారం తంగడిగి కుసుమూర్తి గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామ సభను ఏర్పాటుచేసి గత మూడు ఆర్థిక సంవత్సరంలో ఈ గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులపై జరిగిన రూ. 40 లక్షలతో జరిగిన 16 రకాల పనులపై కూలీల మాస్టర్లు క్షేత్రస్థాయిలో జరిగిన పనులను పరిశీలన చేసి వాటికి సంబంధించిన వివరాలను డీఆర్పి బృందం అధికారులు గ్రామసభలో చదివి వినిపించడం జరిగింది. ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటల పెంపకానికి అవకాశముందని, రైతులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వడ్డే చెన్నప్ప, ఎస్ఆర్పి జీ వసంత్, ఏపీవో నరసింహులు, వీఆర్పీ జి బిందు, గ్రామ కార్యదర్శి ఎల్ స్వామినాథ, టెక్నికల్ అసిస్టెంట్ బాలరాజు, నర్సిరెడ్డి అక్తర్ పాషా ఉన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే



ఊట్కూర్ : ప్రతి గ్రామం అభివృద్ధి చెందేవిధంగా కృషి చేయడం జరుగుతుందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మారెడ్డిపల్లి తండా , లక్ష్మీ పల్లి, సమస్త పూర్ గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులకు మక్తల్ ఎమ్మెల్యే భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గడపగడపకు సంక్షేమ పథకాలు అందే విధంగా తనవంతు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు వివరించారు. నియోజవర్గంలో 41 కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను సద్వినియోగం చేసుకోని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. అనంతరం మొక్కలు నాటారు. ముందుగా వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యేకు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ గౌడ్ వైఎస్ఎంపీపీ ఎల్లా గౌడ్ , మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్ , వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు సురేష్, కథలప్ప, సమృద్ధి, జయప్రకాశ్ రెడ్డి, మోహన్, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదును.. ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

- డీఎస్పీ కే.సత్యనారాయణ



నర్వ : వివిధ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చి ప్రజలు ఇచ్చిన ప్రతి ఫిర్యాదును ఆన్లైన్లో నమోదు చేయాలని,పెండింగ్ కేసులను తక్షణమే పరిష్కరించాలని నారా యణ పేట జిల్లా డీఎస్పీ కే సత్యనా రాయణ సూచి ంచారు. శుక్రవారం వార్షిక తనిఖీల్లో భాగంగా నర్వ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశా రు. స్టేషన్ పరిధిలోని పెండింగ్ కేసుల వివరాలు, వాటి పురోగతిని ఎస్సై కురుమయ్యను అడిగి తెలుసు కుని ఫైళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పెండింగ్లో ఉంచకూడదని సూచించారు. ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూడాలన్నారు. అదేవి ధంగా రానున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అక్రమ వ్యాపారాలు చేసేవారిపై, రౌడీ షీటర్ల పై, సస్పెక్టెడ్ వారిపై నిఘ ఉంచా లన్నారు. బ్లూ కోట్స్,పెట్రో కార్లు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించి డయల్ 100 కు కాల్ వచ్చిన వెంటనే స్పందించి ఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని సూచి ంచారు. అంతకు ముందు పోలీస్ స్టేషన్లోని పరిసరాలను పరిశీలించారు. వారానికి ఒకసారి శ్రమదానం చేయాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్ర మంలో మరికల్ సీఐ రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



అలంపూర్ : జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను ఇబ్రహీంపట్నం సీనియర్ సివిల్ జడ్జీ నాగరాజు కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు సాదర స్వాగతం పలికారు. జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట అలంపూర్ కోర్టు చిన్నరాజు ఉన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్



మహబూబ్‌నగర్ డెస్క్ : భారీ వర్షాల కారణంగా క్రిష్ణా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం మక్తల్ రాజీవ్ బీమా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లిఫ్ట్ -1స్టేజి 2 లను తనిఖీ చేశారు. రిజర్వాయర్ కెపాసిటీపై అడిగి తెలుసుకున్నారు. లిఫ్ట్ ద్వారా ఎన్ని రోజులు నీటిని బయటకు పంపారని అడగగా 22 రోజులపాటు నీరు లిఫ్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు. చిన్న గోప్లాపూర్‌లో పంప్ హౌస్ తనిఖీ చేసి నీటి నిల్వలను అడిగి తెలుసుకున్నారు. 105 ట్యాంకులు ఉన్నాయని నీటిపారుదల శాఖ అధికారి తెలిపారు. పసుపుల ఘాట్‌ను తనిఖీ చేశారు. వరద సమయంలో ప్రజలను అప్రమత్తం చేసేలా అధికారులు 24 గంటల పాటు అధికారులు సిద్ధంగా ఉండాలని ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారి డిప్యూటీ ఈ. ఈ.వెంకటరమణ, తాహసీల్దార్ తిరుపతయ్య ఎంపీడీవో, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంటల పరిశీలన..



ధరూర్ : నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ధరూర్ మండలంలోని పెద్దపాడు, చిన్నపాడు, పార్చర్ల, సోంపురం, మన్నాపురం, ధరూర్, దోర్నాల గ్రామాల మీదుగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ విత్తనపత్తి రైతులతో మాటామంతి కార్యక్రమం నిర్వహించి సీడ్ పత్తి పంట పొలాలను పరిశీలించారు..ఈ సందర్భంగా ధరూర్ మండలంలోని ఆయా గ్రామాలలో విత్తనపత్తి రైతుల పొలాలకు వెళ్లి వారితో మాట్లాడి, విత్తన పత్తి సాగులో వారి కష్టాలను తెలు సుకున్నారు. అనంతరం ధరూర్ శివారులోని ఓ వ్యవసాయ పొలంలో జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ రైతులతో కలిసి భోజనం చేశారు. ఏళ్లుగా విత్తన పత్తి సాగు చేస్తున్న అప్పులపాలవుతున్నామని ఈ సందర్భంగా రైతులు పేర్కొన్నారు. మరి అప్పులపాలై నష్టం వస్తున్నట్లయితే విత్తనపత్తిని ఎందుకు సాగు చేస్తున్నారని రంజిత్ కుమార్ ప్రశ్నించగా.. అప్పులు కట్టడానికి విత్తన పత్తిని సాగు చేస్తున్నామని ఒకవేళ సాగు చేయకపోతే ఆర్గనైజర్లు తమ అప్పులు కట్టాలని తమ ఇండ్ల ముందరికి వస్తున్నారని రైతులు పేర్కొన్నారు. చిన్నపాడులో రైతు వెంకటేష్ 3లక్షల రూపాయలకు 2 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోగా మళ్లీ అట్టి అప్పు డబ్బును కడతామని చెప్పిన కూడా భూమిని తిరిగి ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఏళ్లుగా విత్తన పత్తిని సాగు చేస్తున్న రైతులు ఒకవైపు ఆర్గనైజర్ల దోపిడీతో, పంటలు నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపో తున్నాయరన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు నాగేష్ యాదవ్,ఆలూరు వెంకట్రాములు, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షులు మునెప్ప, ఆంజనేయులు,సహాయ కార్యదర్శిలు రామకృష్ణ, తిప్పన్న,నాయకులు అడవి ఆంజనేయులు, జగదీష్,కృష్ణ, మల్దకల్, భరోసా ఆంజనేయులు,దరెప్ప మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, కార్యదర్శి తిమ్మప్ప,నాయకులు లక్ష్మన్న,నేతన్న,గోపాల్,ఆశన్న,భూపతి,వీరేష్ కె.టి.దొడ్డి మండల సమన్వయ కర్తలు అంజి, దస్తగిరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి బీ.నరసింహ

నారాయణపేటటౌన్ : జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి బీ. నరసింహ డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టీయూ జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట కొనసా గుతున్న గ్రామ పంచాయతీ వర్కర్స్ సమ్మె శుక్రవారం నాటికి 23వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమానికి ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి బీ.నరసింహ మద్దతు తెలిపి మాట్లాడుతూ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. రాష్ట్ర వ్యాప్తంగా దశల వారి పోరాటాలలో సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, పంచాయతీ కార్మికులకు జీఓ నెం.60 ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని అన్నారు. ప్రమాదంల్లో మరణించిన కార్మికుల కుటుంబానికి రూ.25 లక్షల నష్ట పరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రాజు, భీంశప్ప, నాగేష్, వెంకటయ్య, హను మంతు, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.



మొహర్రంకు పటిష్ట బందోబస్తు : ఎస్పీ

నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లాలో మొహర్రం పండుగ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీర్ల చావడీల వద్ద పీర్ల ఊరేగింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా ఫోర్స్ తో పాటు ఉమ్మడి జిల్లా నుంచి 116 మంది పోలీసులతో మొత్తం 300 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అడిషనల్ ఎస్పీ1, డీఎస్పీ2, సిఐలు-10, ఎస్సైలు 28 మంది, ఏఎస్ఐ లు, హెడ్ కానిస్టేబుల్స్ 37, మహిళా పోలీసులు 22, జిల్లా స్పెషల్ పార్టీలు 4, కానిస్టేబుల్స్190, హోంగార్డ్స్30 మొత్తం 300 మంది పోలీసు అధికారులు సిబ్బందితో నారాయణపేట, ఉట్కూర్, మక్తల్ పరిధిలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. కుల,మతాలకు అతీతంగా పండుగ జరుపుకోవాలని, ప్రజలు పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియా పై ఫేస్ బుక్, వాట్సప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ పూర్తి నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇతరులకు ఇబ్బందులు కలిగే విధంగా ఎలాంటి అనుచిత పోస్టులు వైరల్ చేయరాదని హెచ్చరించారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేయాలని కోరారు.

పదోన్నతులతో బాధ్యత పెరుగుతుంది..

నారాయణపేట జిల్లాలో విధులు నిర్వర్తిస్తూ ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ నుంచి ఏఆర్ ఎస్ఐ గా పదోన్నతి పొందిన1993 బ్యాచ్ కి చెందిన ఎన్ నరేందర్‌గౌడ్ శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ వన్ స్టార్ ను తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతితో పాటు బాధ్యత పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు డేవిడ్ విజయకుమార్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టులో చేపల వేట నిషేధం

నారాయణపేటటౌన్ : జూలై , ఆగస్టు మాసాలలో చేపల సంతానోత్పత్తి కాలాన్ని పురస్కరించుకొని నదులు రిజర్వాయర్లలో చేపల వేట నిషేధించామని మత్స్యశాఖ అధికారి ఎన్. రాణా ప్రతాప్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం వర్షాలు భారీగా కురుస్తున్నందున చెరువులు, నదులు, రిజర్వాయర్లు, కాలువలలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని, ప్రమాదాల నుంచి అప్రమత్తంగా ఉండాలని కోరారు.

జూరాలకు భారీగా వరద.. 22.గేట్ల ఎత్తివేత

- 122.262 క్యూసెక్కుల నీటి విడుదల
- కొనసాగుతున్న విద్యుత్ పత్తి



ధరూర్ : దరూర్ మండలంలోని జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద ప్రవాహం శుక్రవారం మధ్యాహ్నం భారీగా వరద నీరుచేరడంతో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో 22.గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. జూరాలలో నీటిమట్టం 318.16 ఉంది అవుట్ ఫ్లో 122.262 దిగువ ప్రాంతానికి వదిలారు. క్యూసెక్కులు, ఇన్‌ఫ్రా 1.20 వేల క్యూసెక్కులుగా వచ్చి చేరుతుందని ప్రాజెక్టు పర్యవేక్షణ అధికారులు తెలిపారు. అదే కోణంలో. జూరాల జలవిద్యుత్ కేంద్రం ఐదు యూనిట్లలో యూనిట్లలో 45.374 క్యూసెక్కులనేరును జల విద్యుత్మె కేంద్రం ద్వా శ్రీశైలం జలాశంలోనికి వదులుతున్నారు. నెట్టెంపాడుకు 750 బీమా లెఫ్ట్ వన్ 1650 ఎడమ కాలువక నీ 350 క్యూసెక్కుల నీటిని వదిలారు. ఈ సందర్భంగా జూరాల ప్రాజెక్టు నుంచి శ్రీశైలం జలాశయానికి వదులుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో భారీ ఎత్తున వరదలు రావడంతో వరద నీరు పెరుగు తుందని జూరాల ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

నేడు దళిత జర్నలిస్టుల ఆత్మగౌరవ సభ

ధరూర్ : ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి సమావేశం జిల్లా కేంద్రంలో శనివారం 29న, ఉదయం11.00 గంటలకు దళిత జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో దళిత జర్నలిస్టుల ఫోరం ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు దాద పోగు వెంకటన్న శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ, ప్రతిక్షణం సమసమాజం కోసం పని చేసే జర్నలిస్టుల పాత్ర కీలకం అని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను ప్రత్యేకంగా ప్రభుత్వం పట్టించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దళిత జర్నలిస్టులకు రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నారు. ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ మంజూరు చేయాలని, జిల్లా అక్రిడిటేషన్ కమిటీలో సభ్యుడిగా ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి దళిత జర్నలిస్టు తమ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఏకం కావాలి అని అన్నారు.

నర్వ : మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించే దళిత జర్నలిస్టుల ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలని తెలంగాణ దళిత జర్నలిస్టు ఫోరం నర్వ మండల అధ్యక్షుడు మల్లన్ కోటి శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. దళిత జర్నలిస్టు కుటుంబ సభ్యులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

పోస్టర్ల ఆవిష్కరణ



ఊట్కూర్ : మండలంలోని అమీన్పూర్ పగిడిమారి, వల్లంపల్లి గ్రామాల్లో శుక్రవారం ఐఎఫ్ టీ యూ ఆధ్వర్యంలో ఆగస్టు 4న జరిగే కార్మిక గర్జనకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు చన్నప్ప ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 4న జరిగే కార్యక్రమానికి అధిక సంఖ్యలో అసంఘటిత కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంజప్ప చంద్రశేఖర్‌రెడ్డి, రాములు, హనుమంతు, అంజప్ప తదితరులు పాల్గొన్నారు.